APBIL/26/A4072.

గోదావరి భవిష్యత్ వార్త

గోదావరి స్పెషల్ బులిటెన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 105 సెప్టెంబర్ 03 గురువారం 2026 పేజీలు : 8 వెల : 2 రూ.

## వృద్ధురాలికి సన్ గ్లాసెస్ గిఫ్ట్‌గా ఇచ్చిన ముఖ్యమంత్రి విజయ్..

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ సేలం జిల్లా పర్యటన సందర్భంగా ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి విజయ్ ఓ వృద్ధురాలికి 40 వేల రూపాయలు విలువ చేసే తన సన్ గ్లాసెస్‌ను బహుమతిగా ఇచ్చారు. స్వయంగా ఆయన చేతులతోటే వృద్ధురాలికి సన్ గ్లాసెస్ తొడిగారు. ఆ వివరాల్లోకి వెళితే.. మెట్టూర్ డ్యామ్ గేట్లు తెరిచి, వరి రైతులకు సాగు నీరు అందించటం కోసం సీఎం విజయ్ మంగళవారం సేలం జిల్లాకు వెళ్లారు. మెట్టూర్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ స్టేషన్‌ను పరిశీలించిన తర్వాత చెన్నై తిరుగు ప్రయాణమయ్యారు.

## గొల్లగుప్పలో పలువురికి అస్వస్థత.. మందులు ల్యాబ్‌కు పంపాలని పవన్ ఆదేశం

అమరావతి : పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందుల (క్లోరోక్వీన్)ను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి.. బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై ఆయన విచారం వ్యక్తం చేశారు. బాలిక కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సీఎంకు జిల్లా కలెక్టర్ వివరించారు. మలేరియా నివారణ కోసం మాత్రలు తీసుకున్న 53 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో పలువురు అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో తెలంగాణలోని భద్రాచలంతోపాటు లక్ష్మీపురంలో వారంతా చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని అదేశించిన సంగతి తెలిసిందే.

# బంగారం కొనొద్దని మోదీ ఎందుకు చెబుతున్నారు? అసలు టార్గెట్ బంగారం కాదు.. డాలర్లే!

బంగారం అంటే భారతీయులకు కేవలం ఆభరణం కాదు.. ఆస్తి, భద్రత, సంప్రదాయం. అలాంటి బంగారం కొనుగోళ్లను తగ్గించుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పదేపదే విజ్ఞప్తి చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా మరోసారి ఆయన అవసరం లేకపోతే బంగారం కొనవద్దని.. విదేశాల్లో పెళ్లిళ్లు, అనవసర విదేశీ పర్యటనలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సూచన వెనుక ఉన్న అసలు ఆర్థిక లెక్కను పరిశీలిస్తే.. టార్గెట్ బంగారం కాదు.. దేశం నుంచి బయటకు వెళ్లే డాలర్లే అన్న విషయం అర్థమవుతుంది. ాశ్రీంశీ =ఘుస - భారీగా పడిపోతున్న బంగారం ధరలు.. గోల్డ్ కొనడానికి ఇదే మంచి సమయమా? బంగారం కొనగానే దేశానికి ఏం నష్టం? భారత్‌లో వినియోగించే బంగారంలో పెద్ద భాగం దిగుమతుల ద్వారానే వస్తుంది. అంటే దేశంలో ఒక వ్యక్తి బంగారం కొనుగోలు చేసినప్పుడు ఆ డిమాండ్‌లో కొంత భాగం చివరికి విదేశీ మార్కెట్లకు చెల్లింపుగా మారుతుంది. ఈ దిగుమతులకు ప్రధానంగా విదేశీ కరెన్సీ.. ముఖ్యంగా డాలర్లు అవసరం. ఇదే అసలు సమస్య. ఇప్పటికే ముడి చమురు, ఎలక్ట్రానిక్స్, యంత్రాలు వంటి కీలక వస్తువుల కోసం భారత్ భారీగా విదేశీ కరెన్సీ ఖర్చు చేస్తోంది. వీటిని పూర్తిగా ఆపేయడం సాధ్యం కాదు. కానీ అవసరం లేని దిగుమతిని కొంతకాలం వాయిదా వేయగలిగితే మాత్రం డాలర్లపై ఒత్తిడిని తగ్గించవచ్చు. 2026లో బంగారం ధరలు కూడా భారీగా పెరిగాయి. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ప్రకారం 2026 రెండో త్రైమాసికంలో భారత బంగారం డిమాండ్ పరిమాణం ఏడాది ప్రాతిపదికన 6% తగ్గినా అధిక ధరల కారణంగా మొత్తం ఖర్చు రూ. 1.979 లక్షల కోట్లకు చేరింది. బంగారం తగ్గితే రూపాయికి ఎలా మేలు? ఇక్కడే డాలర్--రూపాయి లెక్క వస్తుంది. బంగారం దిగుమతులు తగ్గితే దిగుమతిదారులకు అవసరమయ్యే డాలర్ల డిమాండ్ కూడా తగ్గుతుంది. డాలర్లకు డిమాండ్ తగ్గడం వల్ల రూపాయిపై ఉండే ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంటుంది. అయితే "బంగారం కొనకపోతే వెంటనే రూపాయి బలపడుతుంది" అనడం మాత్రం సరైనది కాదు. రూపాయి విలువపై చమురు ధరలు, విదేశీ పెట్టుబడులు, అమెరికా డాలర్ బలం, వాణిజ్య లోటు, భౌగోళిక రాజకీయ పరిణామాలు వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. ప్రస్తుతం అధిక చమురు ధరలు కూడా రూపాయికి సవాలుగా ఉన్నాయి. ాశ్రీంశీ =ఘుస - అమెరికా సైనికుల 'శృంగార ఆకలి'.. సెలిక్స్ వర్కర్లను దాచేసిన థాయిలాండ్ పోలీసులు.. 'ముందస్తు' జాగ్రత్తలు! మరి చమురు, యంత్రాలు ఎందుకు ఆపరు? ఇదే మోదీ విజ్ఞప్తిలోని మరో ముఖ్యమైన కోణం. భారత్‌కు చమురు అవసరం. పరిశ్రమలకు యంత్రాలు అవసరం. టెక్నాలజీ, ఎలక్ట్రానిక్ పరికరాల దిగుమతులు కూడా ఆర్థిక వ్యవస్థకు అవసరమే. కానీ బంగారం కొనుగోలులో కొంత భాగాన్ని మాత్రం వాయిదా వేయవచ్చు. అందుకే ఇది "బంగారం చెడ్డది" అనే సందేశం కాదు. అవసరమైన కొనుగోళ్లను ఆపేయాలన్నదీ కాదు. అనవసర వినియోగాన్ని తగ్గించి విదేశీ మారకద్రవ్యాన్ని దేశంలోనే నిలుపుకోవాలన్న ఆర్థిక సందేశంగా దీనిని చూడాలి. ఇది సామాన్యుడికి ఇచ్చిన ఆర్థిక పాఠమా? ప్రభుత్వం మాత్రమే డాలర్లను ఆదా చేయడం కాకుండా ప్రజల వినియోగ



అలవాట్ల ద్వారా కూడా విదేశీ మారకద్రవ్యంపై ఒత్తిడిని తగ్గించాలన్న ఆలోచన మోడీ పిలుపులో కనిపిస్తోంది. విదేశీ సెలవులు, విదేశీ వివాహాలు, అవసరం లేని బంగారం కొనుగోళ్లను తగ్గించి దేశీయ వస్తువులు, సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని మోదీ కోరుతున్నారు. అయితే దీనికి మరో వైపు కూడా ఉంది. బంగారం భారతీయ కుటుంబాల ఆర్థిక భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ బంగారం కొనడం పూర్తిగా మానేయడం వాస్తవిక పరిష్కారం కాకపోవచ్చు. అందుకే మోదీ మాటల అసలు అర్థం "బంగారం వద్దు" కంటే.. "అవసరం లేని విదేశీ కరెన్సీ ఖర్చును తగ్గిద్దాం" అనేదే. బంగారం ఈ పెద్ద ఆర్థిక వ్యూహంలో ఒక భాగం మాత్రమే. దేశ ఆర్థిక వ్యవస్థకు అవసరమైన డాలర్లను కాపాడుకోవడమే దీని వెనుక ఉన్న అసలు లెక్క.

# ఒక్క చీర 21 మందిని కాపాడింది !



కైలాస మానస సరోవర యాత్రలో మంచు కొండల్లో భక్తి పారవశ్యంలో సాగిపోతున్న భక్తులకు హఠాత్తుగా సంభవించిన వరదలు వారు ప్రయాణిస్తున్న బస్సును ముంచెత్తాయి. అయితే వారితో పాటు ఉన్న ఒక మహిళ చీర ఆ ప్రమాదంలో చిక్కుకున్న 21 మంది ప్రాణాలను కాపాడింది. ఆమె సమయస్ఫూర్తి వారి ప్రాణాలను నిలిపింది. మానస సరోవరం యాత్రకు వెళ్లిన 21 మంది తమిళనాడు యాత్రికులకు ఈ ప్రమాదం ఎదురైంది. నేపాల్ - టిబెట్ సరిహద్దుల్లో రసువా ప్రాంతంలో టిప్పర్ - స్యాబ్రుబేసి వైపు ప్రయాణిస్తుండగా ఇది జరిగింది. పైకి చేరిన పూంగోడి అనే యాత్రికురాలు స్వెటర్ వేసుకొని తన చీరను కిందకు వదిలింది. ఆ చీరతో పాటు పక్కనే ఉన్న కేబుల్ సాయంతో 21 మంది ప్రాణాలు కాపాడుకున్నారు. ఒక మహిళ ఎక్కడానికి ఇబ్బంది పడితే చీరను నడుముకు కట్టి పైకి లాగారు. ఈ సమయంలో ఆమె భర్త రత్నకుమార్ కిందకు వెళ్లి సాయం చేశాడు. ప్రమాదం నుండి బయటపడిన వీరంతా భారత్ కు చేరుకున్న తర్వాత విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ వారిని కలిశారు. గత నెల ఆగస్టు 26న నేపాల్ లో ఆకస్మిక వరదల్లో ఇప్పటివరకు 1127 మంది మరణించారు. దాదాపు 4858 మంది గల్లంతయ్యారు. ఇందులో విదేశీయులు, హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లోని కార్మికులు ఉన్నారు. ప్రమాదంలో చిక్కుకుపోయిన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 6,541 మందిని రెస్క్యూ ఆపరేషన్స్ ద్వారా రక్షించారు. హైడ్రో పవర్ టన్నెల్స్ చిక్కుకున్న వారి కోసం భారత్, చైనాల సహాయంతో నేపాల్ రెస్క్యూ ఆపరేషన్స్ నిర్వహిస్తుంది. 1113 మృతదేహాలకు గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. 911 గుర్తించలేని మృతదేహాల వివరాలను పోలీస్ వెబ్ సైట్లో పెట్టారు. ప్రధానంగా చిత్వాన్, నవల్ పరాసి, నువా కోట్, గోర్ఖా, ధాడింగ్, రసువా, తనాహున్ జిల్లాలు వరదల్లో ప్రభావితం అయ్యాయి. టిబెట్ వైపు కూడా 16 మంది మరణించగా, 546 మంది గల్లంతయ్యారని తెలుస్తోంది. కానీ కేవలం చీర సాయంతో 21 మంది ప్రాణాలు దక్కించుకోవడం గమనార్హం.

# రంగనాథ్ సేఫ్ .. ఆ ఐఏఎస్ లకు వారెంట్ !

ఉద్దేశ పూర్వకంగా కోర్టు ఉత్తర్వులను పదే పదే ఉల్లంఘిస్తున్నారని కోర్టుకు ఇచ్చిన క్షమాపణను తిరస్కరించి హైడ్రా కమీషనర్, ఐపీఎస్ అధికారి రంగనాథ్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని జస్టిస్ అనిల్ కుమార్ జుకంటి సారధ్యంలోని సింగిల్ బెంచ్ ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ సంజయ్ జాజుకు ఆదేశాలు జారీచేసిన విషయం తెలిసిందే. అయితే తమ ప్రభుత్వంలో హైడ్రా సమర్దవంతంగా పనిచేస్తుందని, ఎవరిని పదవుల్లో నియమించాలి అని కోర్టులు నిర్దేశిస్తే ఎలా ? అని సీఎం రేవంత్ రెడ్డి కోర్టు తీర్పుపై స్పందించిన విషయం తెలిసిందే. అయితే తన మీద సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై హైడ్రా కమీషనర్ రంగనాథ్ డివిజన్ బెంచ్ లో అప్పీలు చేశాడు. తన మీద చర్యలను నిలిపివేయాలని పిటీషన్లో పేర్కొన్నాడు. ాశ్రీంశీ =ఘుస - భారీగా పడిపోతున్న బంగారం ధరలు.. గోల్డ్ కొనడానికి ఇదే మంచి సమయమా? ఈ నేపథ్యంలో జస్టిస్ శామ్ కోషి, నరసింగరావు నందికొండలతో కూడా బెంచ్ సింగిల్ జడ్జి ఉత్తర్వులను సస్పెండ్ చేసి, ఈ కేసులకు సంబంధించిన భూములపై స్టేటస్ కోకు ఆదేశించింది. తదుపరి విచారణను నవంబరు 3కు వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 63 సార్లు రంగనాథ్ కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించాడని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సింగిల్ జడ్జ్ బెంచ్ ఆయనను పదవి నుండి తొలగించాలని గతంలో ఆదేశాలు ఇచ్చింది. తాజాగా డివిజన్ బెంచ్ ఉత్తర్వుల నేపథ్యంలో రంగనాథ్ సేఫ్ అని చెప్పాలి. అయితే ఇదే సమయంలో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించారని ఇద్దరు ఐఏఎస్ అధికారులు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ లకు బెయిలబుల్ వారెంట్లు జారీ చేసింది. భూసేకరణ పరిహారం చెల్లింపుల విషయంలో కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంపై కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు తీసుకోరాదో ఆగస్టు 31న హాజరై వివరణ ఇవ్వాలని ఇద్దరికీ గతంలో కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయినా వారు మంగళవారం హాజరు కాకపోవడంతో సెప్టెంబరు 7న వారిద్దరినీ హాజరు పరచాలని జస్టిస్ శ్రవణ్ కుమార్ రిజిస్ట్రీని ఆదేశించారు. బడ్జెట్ పరిమితంగా ఉ ండడం, జారీచేసిన టోకెన్లు ఎక్కువగా ఉండడంతో ప్రాధాన్యతా క్రమంలో జరుగుతున్న చెల్లింపుల నేపథ్యంలో కొంత జాప్యం జరిగిందని, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించే ఉద్దేశం సందీప్ కుమార్ సుల్తానియాకు లేదని, ఆయన ఆగస్టు 23 నుండి సెప్టెంబరు 1 వరకు విదేశీ పర్యటనలో ఉన్న నేపథ్యంలో కోర్టుకు రాలేకపోయారని ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ కౌంటర్ దాఖలు చేశారు. మరో అధికారి వికాస్ రాజ్ హాజరు నుండి మినహాయింపు కోరుతూ ఎలాంటి పిటీషన్ దాఖలు చేయలేదు. ఇద్దరు అధికారులు ఆన్ లైన్లో గానీ, వ్యక్తిగతంగా గానీ హాజరు కాలేదు. ఈ నేపథ్యంలో ఇద్దరు అధికారులకు బెయిలబుల్ వారెంటు జారీ చేయడం మినహా కోర్టు ముందు మరో దారి లేదని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. మొత్తానికి ఐపీఎస్ అధికారి రంగనాథ్ సేఫ్ జోన్లోకి వెళ్లగా, ఈ ఇద్దరు అధికారులు బెయిలబుల్ వారెంట్లు అందుకున్నారు.

# వైఎస్సార్ లేకుండా 17 ఏళ్ళు...

## ఆ రోజు ఏమి జరిగింది ?



వైఎస్సార్ అన్న మూడు అక్షరాలు తెలుగు వారి జీవితాలతో ఎంతగానో పెనవేసుకుని పోయాయి. అచ్చంగా మూడు దశాబ్దాల పాటు వైఎస్సార్ కూడా తన రాజకీయ జీవితం ప్రజా రంజకంగా కొనసాగించారు. ఎక్కడ మొదలెట్టారో కానీ సరిగ్గా మూడు దశాబ్దాల తర్వాత యాధృచ్ఛికంగా రాజశేఖరెడ్డి రాజకీయ జీవితం ముగిసింది. ఆయన తరచూ అనే మాట ఒకటి ఉండేది. అరవై ఏళ్ళు వచ్చిన తరువాత రాజకీయాలకు దూరంగా ఉంటాను స్వచ్ఛందంగా పదవీ విరమణ చేస్తాను అని. ఆయన ఏ ముహూర్తాన ఆ మాట అన్నారో కానీ అది అలాగే జరిగిపోయింది. ఆయన అరవై ఏళ్ళ పుట్టిన రోజు జరుపుకున్న రెండు నెలలకే ఈ భువిని వీడి దివికి పయనం అయ్యారు. ఆ రోజు సెప్టెంబర్ 2. ఇక 2009 సంవత్సరం. అది తెలుగు వారికి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అ రోజున రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ లో హైదరాబాద్ నుంచి చిత్తూరు జిల్లాకు వెళ్ళే క్రమంలో దారిలోనే ప్రమాదం జరిగి దుర్మరణం పాలు అయ్యారు. వైఎస్సార్ ఈ లోకం వీడి సరిగ్గా పదిహేడేళ్ళు అవుతోంది. కాలం లెక్కలో ఇది పెద్దగా గణించతగినది కాదు, కానీ మానవ జీవితంలో ఈ పదిహేడేళ్ళు ఎంతో విలువైనవి. ఎంతో ముఖ్యమైనవి. అంతే కాదు కచ్చితంగా ఎంతో సుదీర్ఘమైనవి కూడా అని చెప్పాల్సి ఉంది. అయితే ఇదే కాలం చేసే మాయాజాలంలో ఈ పదిహేడేళ్ళు కూడా కరిగిపోతున్నాయి. నిన్నా మొన్నా జరిగినట్లుగానే ఆ దుర్ఘటన ఉంది. వైఎస్సార్ మన మధ్య లేడు అని ఎవరూ అనుకోకుండా ఉండలేని పరిస్థితి. అలాగే ఆయన దూరం అయ్యారని తలచుకుని ఆ విషాదాన్ని వీడలేని దుస్థితి. ఇలా రెండు రకాలైన భావజాలంతో సతమతం అవడం వైఎస్సార్ విషయంలోనే జరిగింది. ఎందుకంటే ఆయన మరణం మిగిల్చిన విషాదం మామూలుది కాదు. ప్రతీ కుటుంబంలోనూ తమ వారికి పోగొట్టుకున్నామన్న బాధతో విలవిలలాడిన సందర్భం అది. వైఎస్సార్ మరణ వార్త వినగానే ఎంతో మంది తమ ప్రాణాలను వదిలారు. అలా వందల మంది మరణించడం కూడా ఒక చరిత్ర మిగిల్చిన గుర్తుగానే చూడాలి. నిజానికి చూస్తే 2009 సెప్టెంబర్ 2న ఏమి జరిగింది అన్నది కూడా ఒక్కసారి గతాన్ని నెమరేసుకుంటే పెను విషాదానికి ముందు వైఎస్సార్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. సెప్టెంబర్ 2న ఉదయాన్నే ముఖ్యమంత్రిగా ఆయన దిన చర్య మొదలైంది. చిత్తూరు జిల్లలో రచ్చ బండ కార్యక్రమానికి వైఎస్సార్ వెళ్లాల్సి ఉంది. ఉ దయం 8:38 గంటలకు వైఎస్సార్ బేగంపేట విమానాశ్రయం నుండి వైఎస్సార్ ట్విన్ ఇంజన్ బెల్ 430 హెలికాప్టర్‌లో చిత్తూరు జిల్లా నల్లగండ్ల గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొనడానికి బయలుదేరారు. ఇక ఆయన వెంట ఐఏఎస్ అధికారులు పి. సుబ్రమణ్యం, కెఎస్. సి రఘువీంద్రనాథ్, పైలట్లు ఎస్. కె భాటియా, ఎంఎస్ రెడ్డి ఉన్నారు. కొంత దూరం హెలికాప్టర్ ప్రయాణించి కర్నూలు దాటిన తర్వాత సమయం సరిగ్గా 9:12 గంటల ప్రాంతంలో చూస్తే హెలికాప్టర్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ తో పూర్తిగా సంబంధాలను కోల్పోయింది. అలా 2009 సెప్టెంబర్ 2న ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ నల్లమల అడవుల్లో కూలిపోయి ఆయనతో పాటు మరో నలుగురు దుర్మరణం పాలయ్యారు. ఇక ఆ సమయంలో వాతావరణం కూడా ఇబ్బందికరంగా ఉంది. నల్లమల అటవీ ప్రాంతంలో భారీ వర్షంతో పాటు దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దాంతోనే ఈ పెను ప్రమాదం జరిగింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కనిపించకపోవడం అంటే అది దేశవ్యాప్తంగా కాదు అంతర్జాతీయంగా సంచలనం అయింది. ఆ వెంటనే గాలింపు చర్యలు మొదలయ్యాయి. ఇక ఆ రోజు మధ్యాహ్నం 12 గంటలకల్లా హెలికాప్టర్ అదృశ్యమైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది ఆ వెంటనే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సుఖోయ్ విమానాలు ఇస్రో ఉపగ్రహాలు గ్రేహౌండ్స్ దళాలు పెద్ద ఎత్తున గాలింపు చేపట్టాయి. ఆ భారీ కసరత్తు మధ్య మరుసటి రోజు అంటే సెప్టెంబర్ 3న ఉదయానికి కర్నూలుకు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న పావురాల గుట్టపై హెలికాప్టర్ శకలాలు లభ్యమయ్యాయి. వైఎస్సార్ తదితరులు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కొండను బలంగా ఢీకొనడంతో వైఎస్సార్ సహా ఐదుగురు అక్కడికక్కడే మరణించినట్లు రక్షణ దళాలు ధృవీకరించాయి. దాంతో ఉమ్మడి ఏపీ వ్యాప్తంగానే కాదు దేశమంతా శోకతప్త అయింది. వైఎస్సార్ అభిమానులు అయితే తట్టుకోలేక పెద్ద ఎత్తున ప్రాణాలు విడిచారు. రాజన్నగా గుర్తుంటారు : అయితే వైఎస్సార్ మరణించి ఇన్నేళ్ళు గడుస్తున్నా ఆయన జ్ఞాపకాలు అయితే అలాగే సజీవంగా ఉన్నాయి. ఆయన పాలించినది స్వల్పకాలం అయినా బడుగులకు పేదలకు ఆయన చేసిన మేలుని జనాలు ఇప్పటికీ తలచుకుంటూనే ఉంటారు. ఈ దేశంలోనూ అలాగే ఉమ్మడి ఏపీలో ఎందరో ముఖ్యమంత్రులు పాలించారు. ఎందరో ప్రజాకర్షణ నేతలు కూడా ఏలికలు అయ్యారు. అయితే ఎవరికీ దక్కని ఒక అదృష్టం వైఎస్సార్ కి దక్కింది. ఆయన జనం గుండెలలో శాశ్వతంగా గూడు కట్టుకున్నారు. అందుకే వైఎస్సార్ మరణించి పదిహేడేళ్ళు అంటే అపుడేనా అన్నది వైఎస్సార్ అభిమానులతో పాటు తెలుగు వారి మాట.

# నిమజ్జనం : రాజుకుంటున్న రగడ !



సెప్టెంబర్ 14 సోమవారం నాడు వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల్లో గణేషుని విగ్రహాలను ప్రతిష్టించేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు. ఇక హైదరాబాద్ నగరంలో వినాయక చవితి సందర్భంగా ఉత్సవాలు ఎంత ఘనంగా జరుగుతాయో మనం ప్రతి ఏటా చూస్తున్నదే. అయితే వినాయక చవితి నేపథ్యంలో వినాయకుల నిమజ్జనం అంశంపై హైడ్రా - భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి మధ్య మొదలయిన వివాదం మెల్లగా రాజుకుంటున్నది. హైడ్రా ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన, పునరుద్ధరించిన చెరువుల్లో గణేష్ విగ్రహాల నిమజ్జనం అనుమతించమని హైడ్రా స్పష్టం చేసింది. ముఖ్యంగా కాప్రా చెరువును కేంద్ర ప్రభుత్వం కీలక పట్టణ వెట్ ల్యాండ్ గా గుర్తించిందని, వరద నీటి నిల్వ, భూగర్భజలాలు రీఛార్జ్, జీవవైవిధ్యం, 470 పైచిలుకు వలస పక్షుల ఆవాసం కారణంగా నిమజ్జనం అనుమతించమని చెబుతోంది. చిన్న విగ్రహాలకు బేబీ పాండ్ లు, పెద్ద వాటికి ప్రత్యామ్నాయంగా ఏర్పాట్లు చేసుకోవాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులకు వివరించారు. అయితే నిమజ్జనం అడ్డుకునే అధికారం హైడ్రాకి లేదని, దశాబ్దాలుగా కొనసాగుతున్న ఆచారం అడ్డుకోవడం తగదని, ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లే కాప్రా సహా నగరంలోని అన్ని చెరువుల్లో విగ్రహాలను నిమజ్జనం చేస్తామని గణేష్ ఉత్సవ సమితి స్పష్టం చేసింది. విగ్రహాల నిమజ్జనం మూలంగా చెరువులు కలుషితం అవుతున్నాయి అన్న వాదనకు శాస్త్రీయ ఆధారాలు లేవని, చెరువుల యజమానులు ప్రజలే తప్ప అధికారులు కాదని గణేష్ ఉత్సవ సమితి వాదిస్తోంది. 1954లో హైదరాబాద్ అతిపెద్ద ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సింగారి శంకరయ్య చేత స్థాపించబడింది. 1970ల నుండి విగ్రహాలను హుస్సేన్ సాగర్ లో నిమజ్జనం చేయడం జరుగుతుంది. 1980 నాటికి అది పెద్ద ఎత్తున నగరంలోని సాంప్రదాయంగా మారింది. 1954 నుండి ఖైరతాబాద్ సహా పెద్ద విగ్రహాలు హుస్సేన్ సాగర్ లోనే నిమజ్జనం అవుతున్నాయి. ఆ తర్వాత నగరంలోని ఆయా సమీప చెరువుల్లో విగ్రహాలు నిమజ్జనం చేస్తున్నారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి 1980లో స్థాపించారు. 1400 నుండి 1500 మండపాలతో ప్రారంభమైన వినాయక చవితి ఉత్సవాలు నేడు లక్షల స్థాయికి చేరుకుంది. ఈ ఉత్సవ సమితి నగరంలోని వినాయక ఉత్సవాలు, నిమజ్జనం ఏర్పాట్లను సమన్వయం చేస్తుంది. మరి నిమజ్జనం విషయంలో హైడ్రా - గణేష్ ఉత్సవ సమితి మధ్య మొదలైన వివాదం ఎలా ముగుస్తుంది అనేది వేచిచూడాల్సిందే.

# పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తూ వ్యక్తి దుర్మరణం..




అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. జనసేన అధినేత, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ఏర్పాట్లలో భాగంగా ఫ్లెక్సీ కడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికి హైదరాబాద్ నుంచి వచ్చిన ఆ యువకుడు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా తీవ్ర శోకఛాయలు అలముకున్నాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ాశ్రీంశీ =ఘుస - భారీగా పడిపోతున్న బంగారం ధరలు.. గోల్డ్ కొనడానికి ఇదే మంచి సమయమా? అమలాపురంలో ఫ్లెక్సీ కడుతూ విద్యుత్ షాక్: అమలాపురంలోని ఒక కళాశాల సమీపంలో మంగళవారం రాత్రి ఈ దురదృష్టకర సంఘటన జరిగింది. జనసేనాని పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల కోసం అభిమానులు భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఫ్లెక్సీని అమరుస్తుండగా ప్రమాదవశాత్తు అది సమీపంలోని విద్యుత్ వైర్లకు తగిలింది. కరెంట్ షాక్ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆ యువకుడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి వచ్చి దుర్మరణం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన యువకుడిని బెండమూర్లంక గ్రామానికి చెందిన రోళ్ల ప్రేమ్ కుమార్‌గా పోలీసులు గుర్తించారు. ప్రేమ్ కుమార్ ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉద్యోగం చేస్తున్నాడు. ఇక తన అభిమాన హీరో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను స్వగ్రామంలోని స్నేహితులతో కలిసి ఎంతో ఘనంగా నిర్వహించాలనే ఉత్సాహంతో ఊరికి వచ్చాడు. అంతలోనే ఈ ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోవడంతో ఆయన కుటుంబంలో తీరని శోకం మిగిలింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, నేతలు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదం ఎలా జరిగిందో పరిశీలించిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక ఈ విషాద వార్త తెలిసిన వెంటనే బీజేపీ నేత యాళ్ల దొరబాబు, జనసేన నాయకులు నల్లా శ్రీధర్, ఏడిద శ్రీను సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు: ఉద్యోగం చేస్తూ ఉన్నతంగా ఎదుగుతాడనుకున్న కుమారుడు పండుగలా జరుపుకోవాల్సిన వేడుకల వేళ శవమై తేలడంతో ప్రేమ్ కుమార్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఇక స్నేహితుడిని కళ్ల ముందే కోల్పోవడంతో తోటి యువకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. గ్రామమంతటా విషాద వాతావరణం అలుముకుంది. పండగలా జరగాల్సిన పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో ప్రేమ్ కుమార్ మరణం తీవ్ర విషాదాన్ని నింపింది. ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టే సమయంలో విద్యుత్ వైర్ల పట్ల తీవ్ర అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇలాంటి ఘోర ప్రమాదాలు జరుగుతాయని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది. ఇక మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు. మరొకవైపు ఇదే విషయంపై మరో చర్చ సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. అభిమానం ఉండాలి కానీ ప్రాణాలు మీదకు వచ్చేలా ఆ అభిమానాన్ని చూపించుకోవాల్సిన అవసరం లేదని .. కుటుంబంలో ఒకరిని కోల్పోతే ఆ కుటుంబానికే ఆ బాధ తెలుస్తుంది కానీ ఇతరులకు కాదు అంటూ హెచ్చరిస్తున్నారు.

# ఇర్రిపాక శివకేశవుల క్షేత్ర అభివృద్ధికి మహా ప్రణాళిక

## తొలి సమావేశంలోనే సంచలన నిర్ణయాలు ప్రకటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, సెప్టెంబర్ 2: జి ఎస్ బి వార్త : జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన కొలువుదీరిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్ల శివకేశవుల క్షేత్ర అభివృద్ధి కమిటీ తొలి సమావేశం ఘనంగా జరిగింది. అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల మణమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా నూతన కమిటీ సభ్యుల పరిచయ కార్యక్రమం నిర్వహించి, అనంతరం స్వామివార్ల దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతుల మణమ్మ మాట్లాడుతూ శివకేశవుల క్షేత్రానికి చైర్మన్ గా నియమించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని, కమిటీ సభ్యులందరి సహకారంతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇర్రిపాక శివకేశవుల క్షేత్రాన్ని దక్షిణ భారతదేశంలోనే ప్రధాన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో 45 మంది సభ్యులతో అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కమిటీ సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అందులో భాగంగా ఈ నెల 4వ తేదీన ఎమ్మెల్యే నెహ్రూ , చైర్మన్ జ్యోతుల మణమ్మ ఆధ్వర్యంలో అష్టలక్ష్మీ సమేత లక్ష్మీ నారాయణుడు ఆలయ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహిస్తామని, 5వ తేదీన విశ్వహిందూ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా అయోధ్య రామమందిరాన్ని పోలిన నూతన రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని ప్రకటించారు. అదేవిధంగా కోటి రాతి శివలింగాలతో కోటిలింగేశ్వర క్షేత్రాన్ని ఇక్కడే ప్రతిష్టించేందుకు మహత్తర ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ఇది కార్యరూపం దాల్చితే ఈ కమిటీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ సమగ్ర అభివృద్ధి, ఏలేరు నది తీర సుందరీకరణ, ధూప దీప నైవేద్యాలకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం నిర్వాసితులకు రూ. 32.10 కోట్ల పరిహారం

## ఫలించిన రైతుల సుదీర్ఘ న్యాయ పోరాటం

## కోర్టు ధిక్కరణ కేసు నేపథ్యంలో ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులు

గోకవరం సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం నిమిత్తం భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, చట్టబద్ధమైన వడ్డీ చెల్లింపుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 32,10,20,150 మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఈ మేరకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ జీవో నంబర్ 496 విడుదల చేశారు. సీతానగరం మండలానికి చెందిన బి. సత్యనారాయణ సహా 28 మంది రైతులు దాఖలు చేసిన పిటిషన్ ఆధారంగా, 2025 అక్టోబర్ 31 నాటి కోర్టు ఉత్తర్వులను అమలు చేయలేదని అధికారులు ఎదుర్కొంటున్న కోర్టు ధిక్కరణ కేసు విచారణకు వచ్చింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆర్. రఘునందన్ రావు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్‌లకు 'షోకాజ్' నోటీసులు జారీ చేశారు. రైతులు సుదీర్ఘ న్యాయ పోరాటం ఫలితంగా సెప్టెంబర్ 1న కోర్టు వాయిదా నేపథ్యంలో ప్రభుత్వం ముందస్తు చర్యల్లో భాగంగా జీవో జారీ చేసింది. ఈ తీవ్రమైన చట్టపరమైన చిక్కులను నివారించేందుకు, అందించిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేసింది. రైతుల న్యాయ పోరాటం పై పలు ప్రజాసంఘాలు, రైతు సంఘాలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలవరం ఎడమ ప్రధాన కాలువలో భాగమైన పురుషోత్తపట్నం ప్రాజెక్ట్ భూబాధితులకు ఈ నిధులు చెల్లిస్తారు. భూసేకరణ అధికారులు వేసిన లెక్కలు, సేకరించిన భూమి విస్తీర్ణాన్ని కలెక్టర్ సమగ్రంగా పరిశీలించాలి. సెక్షన్ 64 నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి ప్రభుత్వానికి నష్టం కలిగిస్తే సంబంధిత సిబ్బంది నుంచే ఆ మొత్తాన్ని రికవరీ చేస్తారు.

# సేవా కార్యక్రమాలతో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## జనసేన నాయకుడు దుగ్గన బాబ్జి



కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను కాకినాడలో ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుగ్గన బాబ్జి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక జగన్నాథపురం మునిసిబు గారి సెంటరులోని నేతాజీ పార్కు వద్ద దుగ్గన బాబ్జి జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అభిమానులు, కార్యకర్తల కోలాహలం మధ్య భారీ కేక్ కట్ చేసి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనావళి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి, అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే స్థానిక మునిసిపల్ పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా దుగ్గన బాబ్జి మాట్లాడుతూ... ప్రజా సమస్యలను ప్రశ్నించేందుకే పార్టీని స్థాపించిన తమ ప్రియతమ నేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. దేశవిదేశాల్లోని అభిమానులు పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని ఒక పండుగలా జరుపుకుంటున్నారని, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వరదా దొరబాబు, గొల్లపల్లి రాము, భజన సత్తిబాబు, తూము గాంధీ, కొండమూరి గంగాధర్, సిహెచ్. శ్రీరామచంద్రమూర్తి, ఎన్.దారకేసు, కె.కాశీ విశ్వనాథ్, లాల్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్‌లో ఆరు గ్రామాల విలీనానికై 7న కలెక్టరేట్ వద్ద సీపీఎం 24 గంటల దీక్ష

కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : కాకినాడ రూరల్ మండల పరిధిలోని ఆరు గ్రామాలను వెంటనే కాకినాడ నగరపాలక సంస్థ (కార్పొరేషన్) లో విలీనం చేసి, ఆ తర్వాతే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన కలెక్టరేట్ ఎదుట 24 గంటల నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు సీపీఎం కాకినాడ రూరల్ కమిటీ ప్రకటించింది. స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన పార్టీ రూరల్ కమిటీ సమావేశంలో విలీన గ్రామాల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించి ఈ మేరకు తీర్మానించారు. సమావేశ నిర్ణయాలను పార్టీ కన్వీనర్ తిరుమలశెట్టి నాగేశ్వరరావు మీడియాకు వెల్లడించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతోనే ఇంద్రపాలెం, చీడిగ, తూరంగి, రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడి గ్రామాల విలీనానికి అనుకూలంగా నోటిఫికేషన్ విడుదలయ్యిందని, గవర్నర్ ఆర్డినెన్స్ కూడా వచ్చిందని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం మళ్లీ అదే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, గతంలో ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈనెల 7న సోమవారం ఉదయం నుంచి కలెక్టరేట్ వద్ద చేపట్టే 24 గంటల నిరాహార దీక్షకు ప్రభుత్వం స్పందించాలని, ఎన్నికల లోపే విలీన ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు, యువకులు, మేధావులను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల అభివృద్ధి, ఉపాధి, మౌలిక వసతుల కల్పన కోసం గ్రామాల విలీనం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణారావు, చింతపల్లి అజయ్ కుమార్, చిట్టూరి విజయకుమార్, తొట్టిపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ ఉత్సవాలు, నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరగాలి :

## కాకినాడ ఎస్పీ జి. బిందుమాధవ్



కాకినాడ సిటీ 02 సెప్టెంబర్ జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లావ్యాప్తంగా వినాయక చవితి నవరాత్రులు, నిమజ్జన వేడుకలను అత్యంత ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్ స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అధ్యక్షతన అంతర్–శాఖల సమన్వయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అడిషనల్ ఎస్పీ డాక్టర్ ఎం. కిషోర్ కుమార్ పర్యవేక్షించారు. మున్సిపల్, ట్రాన్స్‌కో, ఆర్ అండ్ బి, మత్స్య, పోర్ట్, జీజీహెచ్, దేవాదాయ శాఖల అధికారులు, నగర పరిధిలోని వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్, రూరల్ సీఐలు మరియు నగర గణేశ ఉత్సవ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు. మండపాల వద్ద భక్తుల రక్షణ, క్రమశిక్షణ, విద్యుత్ భద్రత కోసం ప్రత్యేకంగా వాలంటీర్లను ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని మట్టి విగ్రహాల ఆరాధనను ప్రోత్సహించాలని కోరారు. నగర గణేశ ఉత్సవ సమితి అధ్యక్షుడు దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ సాంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహించేందుకు కమిటీలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రతి మండప నిర్వాహకులు తప్పనిసరిగా 'సింగిల్ విండో విధానం' ద్వారా పోలీస్, అగ్నిమాపక, విద్యుత్ శాఖల అనుమతులు పొందాలి. విగ్రహాల ఎత్తు, ఊరేగింపు రూట్ మ్యాప్ వివరాలను ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్లలో సమర్పించాలి. రాత్రి వేళల్లో మండపాల వద్ద వాలంటీర్ల పహారా తప్పనిసరి. ఊరేగింపు సాగే మార్గాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయాలని, రోడ్ల మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. రాత్రి 10 గంటల తర్వాత మైకులు, డీజేల వినియోగంపై ఉన్న ప్రభుత్వ ఆంక్షలను నిర్వాహకులు కచ్చితంగా పాటించాలి. ఈ సమావేశంలో నగర గణేశ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు బొలిశెట్టి వేంకట రామకృష్ణ, కోలా ఎల్లారావు, చిలుకూరి మనోజ్ కుమార్, మహిళా ప్రతినిధులు చామర్తి నాగమణి, సులేమాన్, జుత్తుక శ్రీనివాసరావు, శివ, పెండెం సత్యనారాయణ, చలపతిరావు, పారుపల్లి లక్ష్మణ్, పాలిక శివ, భీమాశంకరం, సతీష్ తదితరులు పాల్గొన్నారు. చట్టానికి, నిబంధనలకు కట్టుబడి ఉత్సవాలను విజయవంతం చేయాలని సమితి ప్రజలకు పిలుపునిచ్చింది.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో కాకినాడ బాలికల సత్తా

## రన్నరప్‌గా నిలిచిన అండర్-17 జట్టు





కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : తిరుపతి వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో కాకినాడ జిల్లా అండర్-17 బాలికల జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి రన్నరప్‌గా నిలిచింది. గత నెల 22 నుంచి 29వ తేదీ వరకు జరిగిన 'అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్' పోటీల్లో కాకినాడ జట్టు రజత పతకాన్ని (రెండవ స్థానం) కైవసం చేసుకుంది. విజేతగా నిలిచిన కాకినాడ జట్టుకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ట్రోఫీ, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా జట్టు కోచ్, న్యూ సెంచరీ స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పచ్చిపాల హారిక మాట్లాడుతూ అండర్-17 బాలికల విభాగంలో తమ క్రీడాకారిణులు టైటిల్ కోసం తీవ్రంగా శ్రమించారని, తుదిపోరులో తృటిలో స్వర్ణం చేజారి రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే జాతీయ స్థాయి పోటీల్లో కాకినాడ జట్టును ప్రథమ స్థానంలో నిలిపేందుకు మరింత కఠోర సాధన చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ద్వితీయ స్థానం సాధించిన జట్టు సభ్యులను, కోచ్‌ను పలువురు క్రీడా ప్రముఖులు, పాఠశాల యాజమాన్యం అభినందించారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ పొందిన కరాటే మాస్టర్

## డాక్టర్ తాండ్రోతు వేరవెంకటరమణ బ్లాక్ బెల్ట్ 6 th డాన్ డిగ్రీ...

## ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కరాటే లో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన డాక్టర్ తాండ్రోతు వీర వెంకటరమణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ 2026 ఏప్రిల్ 26 గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హైదరాబాద్ రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది అని ఖమ్మం కలెక్టర్ దివాకర్ చేతుల మీదుగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ తీసుకోవడం జరిగినది అదే కాకుండా గౌరవ డాక్టరేట్ 2025 నవంబర్ నెలలో రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆశీస్సులు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. 1986 నుండి కరాటే మాస్టర్ గా సేవలు అందిస్తూ గవర్నమెంట్ హై స్కూల్ నుండి అన్ని స్కూల్లో నేర్పిస్తూ జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయ స్తాయి కరాటే పోటీలలో కొన్ని వేల మెడల్స్ సాధించే విధంగా ట్రైనింగ్ ఇచ్చియున్నాము 2017 నుండి ఇన్చార్జిగా కాకినాడ జిల్లా కోనసీమ ఈస్ట్ గోదావరి జిల్లాలలోగవర్నమెంట్ హైస్కూల్లో ఆడపిల్లలకు సెల్ఫ్ డిఫెన్స్ క్లాసెస్ మాస్టర్ ద్వారా ఇప్పించడం జరుగుచున్నది 2001 నుండి జిమ్ కోచ్ గా పవర్ లిఫ్టింగ్ వెయిట్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ డీ ఫిట్నెస్ జిమ్ నుండి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీలకు విద్యార్థులను పంపించుచున్నాము 2004 నుండి జూడో ఒలంపిక్ గేమ్ కోచింగ్ ఇస్తూ జిల్లాస్థాయి రాస్తాయి జాతీయస్థాయి పోటీలకు స్టూడెంట్స్ ని ప్రతి సంవత్సరం 100 పైగా జూడో పోటీలకు స్టూడెంట్స్ ని పంపిస్తున్నాం మరి ఎన్నో మెడల్స్ సాధించారు రాష్ట్రస్థాయి టీం ఛాంపియన్షిప్ ప్రతి సంవత్సరం జూనియర్ సీనియర్లు టీం ఛాంపియన్ మన జిల్లాకు రావడం గర్వకారణం ఆంధ్ర యూనివర్సిటీ జెఎన్టియు యూనివర్సిటీ నన్నయ యూనివర్సిటీ జూడో బోర్డు నెంబర్ గా సేవలు అందిస్తున్నాం స్పోర్ట్స్ అథారిటీ ద్వారా డి ఫిట్నెస్ జిమ్ము ద్వారా కరాటి కోచింగ్ ద్వారా ఫిట్నెస్ ద్వారా 100 మంది పైగా గవర్నమెంట్ ఉద్యోగాలు మా స్టూడెంట్స్ సాధించారు అంతేకాకుండా నా స్టూడెంట్స్ 28 మంది బ్లాక్ బెల్ట్ నా ద్వారా తీసుకున్నారు 40 సంవత్సరాల నుండి ఉచిత కోచింగ్ గవర్నమెంట్ హై స్కూల్ జగ్గంపేట కరాటి జూడో కోచింగ్ డీ ఫిట్నెస్ జిమ్ నందు వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ బాడీ బిల్డింగ్ కోచింగ్ ఇస్తూ ఉన్నాం అని వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు పాల్గొన్నారు.

# అన్నవరంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలు



అన్నవరం, (జి ఎస్ బి వార్త),సెప్టెంబర్ -2 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి వేడుకలు బుధవారం అన్నవరంలో ఘనంగా జరిగాయి.స్థానిక నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ,రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డని, రైతుల కోసం పలు ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలను అమలు చేసి వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించారని, వైయస్సార్ లేని లోటు రాష్ట్రానికి ఎన్నటికీ తీరనిదని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కార్యక్రమంలో అన్నవరం సీనియర్ నాయకులు కొండపల్లి అప్పారావు,ఎంపీటీసీ దడాల సతీష్,గ్రామ అధ్యక్షులు ఆసిన శ్రీనివాస్,బలువు మల్లేశ్వరరావు (బాబి), తాటిపాక కృష్ణ,బొబ్బిలి వెంకన్నబాబు, చల్లా వీర్రాజు,గంపల సత్తిబాబు, గణేశుల బాబ్జి,గూనూరు పోతురాజు,పలివెల కొండబాబు,కటకం ఈశ్వరరావు,జై గంగరాజు, ఈర్లు శ్రీనివాసరావు,గుల్లా ఆనంద్,కర్రి లోవదొర,ఎలిశెట్టి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతికి ఘన నివాళులు

## 17వ వర్ధంతి సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు సేవా కార్యక్రమం



గోకవరం సెప్టెంబర్ 2జి ఎస్ బి వార్త : రైతుబంధువుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా గోకవరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులర్పించారు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల కేంద్రంలో పాత బస్టాండ్ సమీపంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ముసురుమిల్లి ప్రాజెక్టు జలాలతో వైఎస్సార్ విగ్రహానికి జలాభిషేకం నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం భవిత సెంటర్‌లోని దివ్యాంగ విద్యార్థులకు స్నాక్స్ అందచేసే సేవా కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌కు నివాళిగా నాయకులు, కార్యకర్తలు ఒక నిమిషం మౌనం పాటించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీవల్లి వీరబాబు మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రైతుల కోసం పలు ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలను అమలు చేసి వ్యవసాయ రంగానికి అండగా నిలిచారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలు అందించారని తెలిపారు వైఎస్సార్ లేని లోటు రాష్ట్రానికి తీరని లోటని పేర్కొంటూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ఉద్దేశంతో ఎండిన వరి నాట్లతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారంభించిన పలు కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం తమవిగా ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాటి రాంబాబు, దాసరి చిన్నబాబు, సీనియర్ నాయకులు సుంకర రమణ, కర్రీ సూరారెడ్డి, నరాలశెట్టి నరసయ్య, మడికి మైనర్ బాబు, తోలేటి రమ్య శ్రీ ప్రసాద్, బాడిద బోయిన చిన్న , నన్నూరి బుజ్జి, శేఖర్ , ఇజీన కిరణ్, షేక్ వలి, తదితర నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.......

# అమలాపురం హై స్కూల్ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

అమలాపురం సెప్టెంబర్ 2( జి ఎస్ బి వార్త) : రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైసీపీ నాయకులు కార్యకర్తలు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు.. నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ పినిపే శ్రీకాంత్.. వైసిపి నాయకులు సంసాని బుల్లి నాని. చెల్లుబోయిన శ్రీనివాసరావు. కుడిపూడి భరత భూషణ్.మట్టపర్తి నాగేంద్ర. గుత్తుల ప్రసాద్. గోవ్వాల రాజేష్. వాసర్ల సుబ్బారావు. కోరుమిల్లి అనంత్. తదితరులు పాల్గొన్నారు.



# సత్యదేవున్ని దర్శించిన రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి "కొలుసు పార్థసారధి"

## పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయఅర్చకులు



అన్నవరం, సెప్టెంబర్ – 2 : శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ మరియు సమాచార, పౌరసంబందాల శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి విచ్చేసారు. రత్నగిరిపై ఆయనకు దేవస్థానం ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు, చైర్మన్ ఐవి రోహిత్ ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలుకగా, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆస్థాన వేధ పండితులు వీరికి ఆశీర్వచనం గావించి వేధాశీస్సులు అందజేశారు. దేవస్థానం ఈఓ చక్రధరరావు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం, ఫొటో అందజేశారు. అనంతరం రాజగోపురం సమీపంలో గల శ్రీగోకులాన్ని సందర్శించి, సప్తగోవుల ప్రదక్షిణ గావించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా అక్కడకు వెల్లుచూ, మార్గమధ్యలో ఆగి సత్యదేవున్ని దర్శించారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ పి.డి సత్యనారాయణ, సమాచార శాఖ డి.డి పద్మజ,దేవస్థానం పాలకమండలి సభ్యులు ఇందుగబిల్లి లోవకుమారి,డిప్యూటీ కమిషనర్ బాబూరావు, సూపరింటెండెంట్ గంటా విష్ణు, సీనియర్ అసిస్టెంట్ గణపతి, చైర్మన్ సీసీ అత్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. అన్నవరం విచ్చేసిన మంత్రికి అన్నవరం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# మహానేత కు నివాళులు అర్పించిన మాజీ ఎంపీ అనురాధ

అల్లవరం సెప్టెంబర్ 02 ( జి.ఎస్. బి వార్త ): మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వర్ధంతి సందర్భంగా, అల్లవరం మండలం కొమరగిరిపట్నంలోని వైయస్ఆర్ విగ్రహానికి అమలాపురం మాజీ ఎంపి చింతా అనురాధ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి గొప్ప పథకాల ద్వారా పేదల గుండెల్లో వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో రాకాపు విజయలక్ష్మి , పెచ్చెట్టి వెంకటేశ్వరావు , కడలి లక్ష్మణ్ , కొనుకు బాబూరావు , కుడిపూడి శ్రీను , మల్లాడి రాధాకృష్ణ, బొంతు శ్రీను , బొంతు సురేష్ , సాపే కృష్ణ , గెద్దాడ జోన్ తాతారావు , కోపనాతి శ్రీను , బర్రె సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు భారీ బైక్ ర్యాలీ...



సామర్లకోట, సెప్టెంబర్ 2, జి ఎస్ బి వార్త : కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వెయ్యి ద్విచక్ర వాహనాలతో పిఠాపురానికి జనశ్రేణి తరలివెళ్లారు. జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ జనసేన నాయకులు, యువత, కార్యకర్తలు భారీ సంఖ్యలో పిఠాపురం నియోజకవర్గానికి బయలుదేరారు. సామర్లకోట పట్టణంలోని ప్రత్తిపాడు సెంటర్ వద్ద తుమ్మల రామస్వామి జెండా ఊపి బైక్ ర్యాలీని ఘనంగా ప్రారంభించారు. అనంతరం జి. రాగంపేట, వడ్లమూరు, గోరింట, పులిమేరు, దివిలి గ్రామాల మీదుగా విరవ, విరవాడ గ్రామాల మీదుగా ర్యాలీ కొనసాగి పిఠాపురంలోని ఆర్ఆర్బీ హెచ్ఆర్ గ్రౌండ్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుంది. జనసేన జెండాలతో అలంకరించిన వాహనాలు, నినాదాలతో ర్యాలీ సాగడంతో మార్గమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా డిసిసిబి తుమ్మల రామస్వామి మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఒక పెద్ద పండుగలా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో కూడా పార్టీ శ్రేణులు, యువత ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పిఠాపురంనియోజక వర్గంలో జనసేన పార్టీ యువజన విభాగ నిర్మాణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు యువత ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో కార్యకర్తలు చూపిస్తున్న ఉత్సాహం అభినందనీయమని అన్నారు. ఈ భారీ బైక్ ర్యాలీలో నాయకులు సరోజ వాసు, పోలమర శెట్టి సత్తిబాబు, పిట్టా జానకి రామారావు, మంచం సాయిబాబు, పెంకె వెంకటలక్ష్మి, పెద్దాపురం నియోజకవర్గంలోని జనసేన నాయకులు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫీజు రియాంబర్స్, ఆరోగ్య శ్రీ సృష్టికర్త వైఎస్ఆర్

## ఘనంగా 17వ వర్ధంతి కార్యక్రమాలు



సామర్లకోట, సెప్టెంబర్ 2, జి ఎస్ బి వార్త : రాష్ట్రంలో మొట్ట మొదటి సారిగా ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్య శ్రీ పథకాలు ఏర్పాటు చేసి ఎంతోమంది విద్యార్థులను చదివించి, ఎంతోమంది ప్రజల ప్రాణాలు కాపాడిన మహోన్నత వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని పెద్దాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. బుధవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి పురస్కరించుకుని పెద్దాపురం నియోజకవర్గంలోని సామర్లకోట, పెద్దాపురం, సిరివాడ, కాండ్రకోట గ్రామాల్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు వైసీపీ నాయకులతో కలిసి దొరబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను, ఆయన చేసిన పరిపాలనను స్మరించుకుంటూ దేశ వ్యాప్తంగా వాడవాడలా వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని నిర్వహిస్తూ నివాళులర్పించడం జరుగుతుందన్నారు. మొట్ట మొదటి సారిగా ఆరోగ్య శ్రీ వంటి పథకాన్ని పెట్టి ఎంతో మంది ప్రాణాలను నిలబెట్టిన మహానుభావుడు రాజశేఖరరెడ్డి అని, ఆయన మరణించి 17 సంవత్సరాలు గడిచిన కోట్లాది మంది గుండెల్లో సుస్థిరమైన స్థానం డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి స్పందించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మినారాయణ, నెక్కంటి సాయి ప్రసాద్, ఊబా జాన్ మోసెస్, పాగా సురేష్ కుమార్, సేపేని రూప సురేష్ కుమార్, పాలిక కుసుమ చంటిబాబు, లింగం శివప్రసాద్, నియోజన వర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలి :

## సీఐటీయూ డిమాండ్




కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు గత రెండు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీఐటీయూ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ మండిపడ్డారు. జూన్, జులై నెలల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ గ్రీవెన్స్‌లో కాకినాడ జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌కు ఆయన వినతిపత్రం అందజేశారు. అనంతరం సాయంత్రం సమగ్ర శిక్ష అధికారులతో, ఉద్యోగులతో సీఐటీయూ నేతలు సమావేశమై సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల నియామక పత్రాలు, పోస్ట్ శాంక్షన్ ఉత్తర్వులు సమర్పించాలనే సాకుతో జిల్లా వ్యాప్తంగా సుమారు 590 మంది ఉద్యోగులకు రెండు నెలలుగా జీతాలు నిలిపివేశారు. వేతనాల బిల్లులను ఈ నెల 10వ తేదీనే సమర్పించినట్లు జిల్లా అధికారులు జాయింట్ కలెక్టర్‌కు తప్పుడు సమాచారం ఇచ్చారని, వాస్తవానికి జిల్లా ట్రెజరీ కార్యాలయానికి 17వ తేదీనే పంపినట్లు రికార్డులు చెబుతున్నాయని ఆరోపించారు. ట్రెజరీ అధికారులు 17వ తేదీ అర్ధరాత్రే బిల్లులను ఆమోదించినప్పటికీ, ఆర్థిక శాఖ నుంచి ఇప్పటివరకు అనుమతి ఇప్పించడంలో జిల్లా అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఈ జాప్యానికి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ (ఏపీసీ) పూర్తి బాధ్యత వహించాలని రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర సమగ్ర శిక్ష అధికారులు, ట్రెజరీ విభాగాలతో సమన్వయం చేసుకొని బకాయి వేతనాలను విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# తాళ్లరేవు జూనియర్ కళాశాలలో 'డ్రగ్స్ వద్దు బ్రో' అవగాహన సదస్సు




కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈగల్ (జూా+బాజు) విభాగం ప్రతినిధులు పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణపై "డ్రగ్స్ వద్దు బ్రో" పేరిట ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గంజాయి తదితర మత్తు పదార్థాల వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యాలు దెబ్బతినడమే కాకుండా విద్యా, సామాజిక జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు. విద్యార్థులు చెడు వ్యసనాలు, దుష్ట సావాసాలకు దూరంగా ఉండి, లక్ష్య సాధనపై దృష్టి సారించాలని హితవు పలికారు. డ్రగ్స్ రవాణా, వినియోగం వంటి అనుమానాస్పద కార్యకలాపాలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే 'ఈగల్' టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులందరితో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించి, "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సిబ్బంది ఆంజనేయులు, జగదీష్‌లతో పాటు కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# పుష్కరాల్లో మెప్మా స్టాల్స్ ఏర్పాటుకు చర్యలు...

## జిల్లా సమాఖ్య సమావేశంలో పిడి శైలజ




సామర్లకోట, సెప్టెంబర్ 2, జి ఎస్ బి వార్త : మహిళా సంఘాల జీవనోపాది లో భాగంగా రానున్న గోదావరి పుష్కరాల్లో మెప్మా స్టాల్స్ ఏర్పాటుకు సమాఖ్యలు చర్యలు చేపట్టాలని మెప్మా పిడి కె శైలజా, టిఇ రవిశంకర్ లు పిలుపునిచ్చారు. సామర్లకోట మెప్మా కార్యాలయములో కాకినాడ జిల్లా అర్బన్ సమాఖ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు డైరక్టరు, కె శైలజ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ "మన డబ్బులు మన లెక్కలు", మొబైల్ బుక్ కీపింగ్, జీవనోపాదుల యూనిట్ లు, స్పెషల్ ప్రాజెక్ట్ లు, సంఘం, సమాఖ్య, మీటింగ్ లు హాజరు, పొదుపు అప్పులు తదితర అంశాల పై వివరించి సమాఖ్యలకు దిశా నిర్దేశం చేసారు. అనంతరం 11వ వార్డు భీమవరం స్లమ్ లో నవ జ్యోతి సంఘం సమావేశం నకు హాజరై ఎండి ఎం ఎల్ యాప్ ను పరిశీలించారు. ఈ యాప్ ద్వారా సంఘం యొక్క పొదుపు, అప్పు, వివరాల పట్ల సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. సంఘం సభ్యులు యాప్ పట్ల సంతృప్తి ని వ్యక్తం చేయడం జరిగింది. సమావేశంలో టిఇ రవిశంకర్, సియంయం సయ్యద్ హుస్సేన్ లు మాట్లాడుతూ ఆర్పి లు నిర్వహించే సంఘ సమావేశాలు సక్రమంగా నిర్వహించాలని, సంఘ సభ్యుల పొదుపులు, లోన్ రిపేమెంట్ సక్రమముగా చెల్లించే విధముగా చూడాలని కోరారు. జిల్లా అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు డి బుజ్జ మ్మ మాట్లాడుతూ ప్రతి నెల కాకినాడ జిల్లాలో ప్రతి మునిసిపాలిటీ నందు ఒక రోజు జరుగుతుందన్నారు. ప్రతి సమావేశానికి జిల్లా సమాఖ్యకు సంబందించిన ఓబీ లు తప్పక హాజరు కావాలన్నారు. ఈ సమావేశానికి టిఇపి రవిశంకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు, కాకినాడ జిల్లాలోని ప్రతి మునిసిపాలిటీ జెడ్ ఎస్ ఓబీ లు, ఆర్పి లు హాజరయ్యారు.

# ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు...

సామర్లకోట, సెప్టెంబర్ 2, జి ఎస్ బి వార్త : సామర్లకోట పట్టణంలో అమ్మనమ్మ కాలనీలో గల విజయ గణపతి ఆలయసన్నిధిలో సామూహిక వరలక్ష్మి వ్రత కార్యక్రమం 70 మంది ముత్తైదువులతో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దాపురం నియోజకవర్గ బీజేపీ నాయకులు గొరకపూడి చిన్నయ్య దొర పాల్గొని ముత్తయిదువులకు పూజ సామాగ్రి, పసుపు కుంకుమ, రవిక, గాజులు స్టీలు ప్లేట్ తో కూడిన కిట్ లను అందజేసారు. అనంతరం వారిచే ఆలయ అర్చకులు వరలక్ష్మి వ్రత పూజలను శాస్త్రవేత్తంగా నిర్వహించారు. భక్తులకు ప్రత్యేక ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పట్టణ బీజేపీ నాయకులు, మరియు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, స్వామి వారి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



# మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## పాతఇంజరంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు, కార్యకర్తలు



ఐ.పోలవరం, సెప్టెంబర్ 02 (జియస్‌బి వార్త ) : దివంగత మహానేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి (వైఎస్సార్) 17వ వర్ధంతి సందర్భంగా ఐ.పోలవరం మండలంలోని పాతఇంజరం పంచాయతీ పరిధిలో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలను నాయకులు, అభిమానులు స్మరించుకున్నారు. పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, సామాన్య ప్రజల అభివృద్ధి కోసం వైఎస్సార్ తీసుకున్న అనేక నిర్ణయాలు రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని వారు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకునేందుకు చేపట్టిన పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలకు చేరువైన ప్రజానాయకుడిగా వైఎస్సార్ ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జీవితాంతం పనిచేసిన మహానేత వైఎస్సార్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ప్రజాసేవా దృక్పథం, పేదల పట్ల చూపిన ప్రేమ ఎప్పటికీ మరువలేనివని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మూదునూరి సతీష్ రాజు, పెనుమత్స వాసురాజు, కాలే రాజబాబు, కొండేపూడి కృపా వరప్రసాద్, ఎంపీటీసీ మట్టపర్తి శివ, చప్పిడి రమేష్, మోర్తా వీర రాఘవులు, పందు విజయ్, తాళ్లూరి ప్రసాద్, మచ్చ నాగబాబు, పెద్దిరెడ్డి రాంబాబు, చప్పిడి బుజ్జి, పేరాబత్తుల కొండయ్య, తాటిపాక దుర్గాబాబు, గొల్లపల్లి విష్ణు, సూర్యనారాయణ, కన్నీడి సత్తిబాబు, కాశి ధర్మేంద్రతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. మహానేత వైఎస్సార్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# దివంగత మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

## పసువుల్లంక వైఎస్సార్ వారధి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు



ఐ. పోలవరం, సెప్టెంబర్ 02 (జియస్‌బి వార్త ): దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి (వైఎస్సార్) 17వ వర్ధంతి సందర్భంగా ఐ. పోలవరం మండలంలోని పసువుల్లంక వైఎస్సార్ వారధి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ ప్రజలకు అందించిన సేవలను, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో, ప్రజల హృదయాల్లో వైఎస్సార్‌కు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మురమళ్ల సొసైటీ అధ్యక్షుడు, వైసీపీ నాయకుడు సుంకర నాగబాబు, ధూళిపూడి నాగు, సఖిలే జ్యోతి, సంగాని శ్రీను, కావూరి శ్రీను, మోర్త అనిల్, చీకురిమెల్లి తాతారావు, చింతా శ్రీను, పెనుపోతు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

# ఘనంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జనసేన నాయకుల ఘన జన్మదిన శుభాకాంక్షలు




ఐ.పోలవరం, సెప్టెంబర్ 02 (జియస్‌బి వార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత, పవర్ స్టార్ కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఐ.పోలవరం మండలంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ.పోలవరం మండల జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ సవరపు వెంకట్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సవరపు వెంకట్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొని తమ అభిమాన నాయకుడికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# నందివాడ వారి వీధిలో వినాయక చవితి ఉత్సవాలకు రాట ముహూర్తం

**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 02 )** :స్థానిక 23వ వార్డులోని నందివాడ వారి వీధిలో, సాయి గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్, వజ్రగణపతి ఆలయంలో 25వ వినాయక చవితి ఉత్సవాల నిర్వహణకు బుధవారం రాట ముహూర్తం చేశారు. చందా సత్రం మాజీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, సూర్యకుమారి దంపతులచే పురోహితులు బోడెం రవికుమార్ పూజా కార్యక్రమం నిర్వహించి రాట మహోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో పొత్తూరి యతిరాజ్ సంపత్, పేరూరి మహేంద్రనాథ్,సరిదే ధన వెంకటేశ్వరరావు, కనమర్లపూడి చంద్రకాంత్, మారడుగుల సుబ్బయ్య, వానపల్లి మురళీకృష్ణ, నంబూరి కృష్ణ చైతన్య,సోమిశెట్టి భీమేశ్వరరావు,జ్యోతి రామ్ మేరీ,ఏవిలే అనిల్, బాబీ,పొన్నాడ అప్పలరాజు,యండూరి సత్యనారాయణ,బలభద్ర హరిప్రసాద్,బూర నాగేంద్ర, పొత్తూరి వెంకట సత్యనారాయణ, పీరకం వెంకట సీతారాం, గొల్లపూడి రామకృష్ణ, పేరుమాల సత్యనారాయణ, పేరుమాల గోపాలకృష్ణ,వాసంశెట్టి సుబ్బారావు కారుమూరి మూర్తి,దత్తాత్రేయ, నరసింహారాజు,బత్తుల కుమారి, పైలా రమణి, రేణుక, తులసి, సుమ, రేఖ, మద్దుల వాణి, నాగుమిల్లి శిరీష, హేమ, కంకటాల రాధా, 23 వ వార్డు భరత్ ఫ్రెండ్స్ సర్కిల్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై వైసీపీ నేత అసంతృప్తిఅభివృద్ధి కనిపించడం లేదు..

### కృష్ణునిపాలెంలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

### అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోవాలి - మాజీ సర్పంచ్ రౌతు జోగేశ్వరరావు డిమాండ్



గోకవరం సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి కనిపించడం లేదని వైసీపీ నాయకుడు కృష్ణునిపాలెం మాజీ సర్పంచ్ రౌతు జోగేశ్వరరావు ఆరోపించారు తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం కృష్ణునిపాలెం గ్రామంలో ఆయన నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ పాలన, గ్రామ సమస్యలపై పలు విమర్శలు చేశారు. ఈ సందర్భంగా జోగేశ్వరరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోందని అన్నారు. గ్రామాల అభివృద్ధిపై ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు కృష్ణునిపాలెం గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా శాశ్వత పరిష్కారం లభించలేదని ఆరోపించారు. ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ పరిధిలో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఆయన ఆరోపించారు. అక్రమ మైనింగ్ కారణంగా కొండలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని, ప్రకృతి సంపదను విచ్చలవిడిగా దోచుకోవడం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. ప్రకృతి, పర్యావరణాన్ని కాపాడేందుకు అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వ పనితీరును బేరీజు వేసుకుని తగిన సమాధానం ఇస్తారని జోగేశ్వరరావు అన్నారు. స్థానిక ఎన్నికల ఫలితాలపై కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలన ప్రభావం తప్పకుండా ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు.గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ సర్పంచ్ రౌతు జోగేశ్వరరావు కోరారు.

# పర్యావరణాన్ని కాపాడుకుంటూనే అభివృద్ధి సాధించాలి

### ఆదిత్య పాఠశాల విద్యార్థుల పిలుపు



కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : ప్రకృతిని విస్మరించి చేసే అభివృద్ధి వినాశనానికి దారితీస్తుందని, "అభివృద్ధి కావాలి.. విధ్వంసం కాదు" అనే నినాదంతో కాకినాడ అశోక్ నగర్‌లోని ఆదిత్య పాఠశాల విద్యార్థులు గురువారం భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 8, 9, 10 తరగతులకు చెందిన విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతపై స్థానిక ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఇటీవల నేపాల్‌లో సంభవించిన వరదలు, ప్రకృతి వైపరీత్యాలను గుర్తుచేస్తూ విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. "అభివృద్ధి పేరిట ప్రకృతి విధ్వంసానికి మూల్యం చెల్లించేందుకు సిద్ధమేనా?" అంటూ ప్రశ్నించారు. మానవహారం, ప్రార్థనలు, వీధి నాటికల ద్వారా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటిచెప్పారు. నదులు, పర్వతాలు, అడవులు, చెరువుల సహజత్వాన్ని కాపాడాలని, నదీ పరివాహక ప్రాంతాల్లో మితిమీరిన నిర్మాణాలు, భారీ ఆనకట్టలు మరియు జలవిద్యుత్ ప్రాజెక్టుల వల్ల జరిగే నష్టాలను నివారించాలని కోరారు. వ్యర్థాల తగ్గింపు, ప్లాస్టిక్ నియంత్రణ, బాధ్యతాయుతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్య మాట్లాడుతూ.. కేవలం పుస్తక విజ్ఞానానికే పరిమితం కాకుండా, సమాజం పట్ల, పర్యావరణం పట్ల బాధ్యతాయుతమైన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందిస్తున్న ఆదిత్య విద్యాసంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాలీ విజయవంతానికి సహకరించిన శాంతిభద్రతల విభాగం, ట్రాఫిక్ పోలీసులు, సబ్-డివిజనల్ అధికారి మరియు మీడియా ప్రతినిధులకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేసింది.

# సేవే పరమార్థంగా కాజులూరులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### అన్నదానం, విద్యార్థులకు కిట్లు, పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ

### ముఖ్యఅతిథిగా హాజరైన కూటమి పార్టీ సీనియర్ నేత వాసంశెట్టి సత్యం



కాజులూరు:(జిఎస్ బి వార్త) : ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను బుధవారం కాజులూరు మండలంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం హాజరై జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో సార్థకం చేశారు. కాజులూరులో జనసేన నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో, అలాగే గొల్లపాలెం గ్రామంలో జనసేన నాయకులు దేగల సతీష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించి వందలాది మందికి భోజనాలు అందించారు. అదేవిధంగా కాజులూరులో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్యా కిట్లు పంపిణీ చేసి వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించారు. గొల్లపాలెం గ్రామంలో సమాజ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాలు పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తికి ప్రతిబింబంగా నిలిచాయి. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ రాజకీయ నాయకుడిగానే కాకుండా గొప్ప మానవతావాదిగా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుంటూ, సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. సేవా కార్యక్రమాల ద్వారా జన్మదినాన్ని అర్థవంతంగా నిర్వహించిన జనసేన నాయకులు, జనసైనికులను ప్రత్యేకంగా అభినందించారు. యువతలో సామాజిక బాధ్యతను పెంపొందిస్తూ, సేవా తత్వాన్ని ప్రోత్సహిస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# అందమైన చిరునవ్వుకు దంతాల ఆరోగ్యమే ప్రధానం:

### ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ




కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : ముఖారవిందానికి అందమైన చిరునవ్వు ఎంత ముఖ్యమో, ఆ నవ్వుకు ఆధారమైన దంతాలను ఆరోగ్యంగా కాపాడుకోవడం అంతే ప్రధానమని ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. కాకినాడ సాలిపేటలోని పైండా సత్తిరాజు మున్సిపల్ కార్పొరేషన్ బాలికల ఉన్నత పాఠశాలలో 'ఆయుష్మాన్ భారత్' ఆధ్వర్యంలో పాఠశాల ఆరోగ్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా వ్యాప్తంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు దంత ఆరోగ్య సంరక్షణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ద్వారా ఆయన సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఉదయం నిద్రలేచిన వెంటనే, అలాగే రాత్రి పడుకునే ముందు తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలని సూచించారు. మృదువైన (సాఫ్ట్) బ్రష్‌ను ఎంచుకొని, దంతాలపై వృత్తాకారంలో కనీసం రెండు నిమిషాల పాటు తోముకోవాలని తెలిపారు. పళ్ల సందుల్లో ఇరుక్కున్న ఆహార వ్యర్థాలను తొలగించడానికి రోజుకు ఒకసారి డెంటల్ ఫ్లాస్ ఉపయోగించడం ఎంతో మేలని పేర్కొన్నారు. ఫాస్ట్ ఫుడ్స్, చక్కెర పదార్థాలు, కూల్ డ్రింక్స్, చాక్లెట్లు దంతాల పైపొర అయిన ఎనామిల్‌ను తీవ్రంగా దెబ్బతీస్తాయని, వీటిని తీసుకున్న వెంటనే నోటిని శుభ్రంగా పుక్కిలించాలని హెచ్చరించారు. తగినంత నీరు తాగడం వల్ల నోటిలో లాలాజలం ఉత్పత్తి పెరిగి దంతాలు పుచ్చిపోకుండా ఉంటాయని స్పష్టం చేశారు. చిన్న సమస్య వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా, ప్రతి ఆరు నెలలకొకసారి దంత వైద్యుడిని సంప్రదించి పరీక్షలు చేయించుకోవడం శ్రేయస్కరమని తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఈ అంశాలపై సరైన మార్గదర్శనం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశేష సేవలు అందించిన డాక్టర్ అడ్డాలను ఉపాధ్యాయులు, అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సదస్సులో డిప్యూటీ డీఈవో శ్రీ కె.వి. సత్యనారాయణ, కాజులూరు ఎంఈవో డేవిడ్, కాకినాడ అర్బన్ ఎంఈవో రవి, జిల్లా సైన్స్ అధికారి కేసరి శ్రీనివాసరావు, జిల్లా రిసోర్స్ పర్సన్లతో పాటు సుమారు 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గొల్లపాలెంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



కాజులూరు ( జిఎస్ బి వార్త ) సెప్టెంబర్ 2 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను కాజులూరు మండలం గొల్లపాలెం మార్కెట్ సెంటర్లో లో జనసేన నాయకులు దేగల సతీష్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రజా సేవలో ఆయన మరెన్నో శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావిస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహోన్నత వ్యక్తిత్వం పవన్ కళ్యాణ్‌దని అన్నారు. రాజకీయాలను పదవుల కోసం కాకుండా ప్రజా సేవకు వేదికగా మార్చిన నాయకుడిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమాజంలోని బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఆయన చేస్తున్న సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు. జనసేన నాయకులు చిక్కాల దొరబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, నిస్వార్థ సేవతో కోట్లాది మంది అభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడు పవన్ కళ్యాణ్ అని అన్నారు. యువతలో సామాజిక చైతన్యం నింపుతూ, బాధ్యతాయుతమైన రాజకీయాలకు మార్గదర్శిగా నిలుస్తున్నారని తెలిపారు. జనసేన నాయకులు దేగల సతీష్ మాట్లాడుతూ సమాజం పట్ల బాధ్యత, మానవతా దృక్పథం, సేవా తపన కలిగిన నాయకుడిగా పవన్ కళ్యాణ్ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఆయన చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం జన్మదిన వేడుకల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, నూతన వస్త్రాలను వాసంశెట్టి సత్యం చేతుల మీదుగా పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల ద్వారా పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని సార్థకం చేయడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో చుంద్రు వీరా చౌదరి నక్క శ్రీను అంగర కృష్ణ అంగర శ్రీను వనమాడి శ్రీను తాడి రామారెడ్డి దేగల దొరబాబు పలివెల రాజు జన సైనికులు బండి నాని పులుపు ఆనంద్ నాగార్జున శాఖ శ్రీరామ్ దూడల వాసు తదితరులు పాల్గొన్నారు అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు

# కాకినాడలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి, పార్టీ జెండా ఆవిష్కరించిన సివిల్ సప్లైస్ చైర్మన్ తోట సుధీర్, కౌడా చైర్మన్ తలాటం సత్య

### భారీఎత్తునతరలివచ్చినజనసేన శ్రేణులు,వీర మహిళలు కాకినాడ నుంచి పిఠాపురం వరకు భారీ బైక్ ర్యాలీ



కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు కాకినాడ నగరంలో అట్టహాసంగా జరిగాయి. స్థానిక సాలిపేటలోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద నగర అధ్యక్షుడు, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌడా చైర్మన్ తలాటం సత్యతో కలిసి తోట సుధీర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, పుట్టినరోజు కేక్‌ను కట్ చేశారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తోట సుధీర్, తలాటం సత్య మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించే నిజమైన ప్రజా నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయన నాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వకారణంగా ఉందని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల సమష్టి పాలనతో రాష్ట్రంలోని ఐదున్నర కోట్ల మంది ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయని పేర్కొన్నారు.?ఉన్నత సిద్ధాంతాలతో ఆవిర్భవించిన జనసేన పార్టీని భవిష్యత్తులో మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే యువజన విభాగాన్ని ప్రకటించి, పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తామని తెలిపారు. కష్టపడే కార్యకర్తలు, నాయకులకు పార్టీలో సముచిత స్థానం, అధిక ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. అనంతరం జనసేన నాయకులు ఆకుల వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలకు కష్టం వస్తే 'నేనున్నాను' అంటూ ముందుకు నిలిచే దయాగుణం పవన్ కళ్యాణ్ సొంతమని, భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం అనంతరం జనసైనికులు కాకినాడ నుంచి పిఠాపురం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ వేడుకల్లో జనసేన జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, నాయకులు మనోహర్ గుప్తా, చోడిశెట్టి శ్రీమన్నారాయణ, వీర మహిళలు సోనీ ఫ్లోరిన్స్, మరియా సహా పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు



తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.. నాలుగు మండలాల జనసైనికుల సమైక్య ప్రదర్శన.. 54 కేజీ ల భారీ కేక్ కటింగ్



జగ్గంపేట: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ముందుగా కిర్లంపూడి మండలం రామచంద్రపురంలోని తుమ్మలపల్లి రమేష్ స్వగృహం నుంచి కిర్లంపూడి మండల జనసైనికులతో కలిసి భారీ ర్యాలీ ప్రారంభమైంది. ఈ ర్యాలీ జగ్గంపేట టౌన్‌లోని రావులమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకుంది. రావులమ్మ తల్లి ఆలయం వద్దకు జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుకుని ఒకచోట కలుసుకున్నారు. అనంతరం అందరూ కలిసి రావులమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ గారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరింత సేవలందిస్తూ ముఖ్యమంత్రి పదవిని అధిరోహించాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం నాలుగు మండలాల జనసైనికులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ ర్యాలీగా జగ్గంపేట టౌన్ మొత్తం తిరిగి పాత పోలీస్ స్టేషన్ సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడ పవన్ కళ్యాణ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని 54 కేజీ లతో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను తుమ్మలపల్లి రమేష్ కట్ చేసి జనసైనికులు, అభిమానులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం అక్కడి నుంచి భారీ ర్యాలీగా రామవరం, బూరుగుపూడి, తామరడ, బ్రిడ్జి, రామచంద్రపురం, వీరవరం, రాజుపాలెం మీదుగా పిఠాపురం చేరుకుని అక్కడ నిర్వహించిన పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలు, జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను కేవలం సంబరాలకే పరిమితం చేయకుండా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా 84 గ్రామాల్లో జనసైనికుల కృషితో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పలు గ్రామాల్లో వితంతువులకు నిత్యావసర సరుకుల పంపిణీ, పేదలకు దుప్పట్ల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు తదితర సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ గారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని పేదలు, నిరుపేదలు, ఆపన్నులకు అండగా నిలవడమే జనసేన పార్టీ లక్ష్యమని అన్నారు. పవన్ కళ్యాణ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని 84 గ్రామాల్లో జనసైనికులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని తుమ్మలపల్లి రమేష్ పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ గారు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరింత సేవ చేయాలని, రాష్ట్ర అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని, భవిష్యత్తులో ముఖ్యమంత్రి పదవిని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ జనసైనికులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.

# ఏపీ ఎన్జీవోల రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌ను చర్చలకు పిలవాల్సిందే : కాకినాడ జిల్లా సమావేశంలో డిమాండ్




కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తక్షణమే ఏపీ ఎన్జీవోల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి/విద్యాసాగర్‌ను ప్రభుత్వం చర్చలకు పిలవాలని, పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కాకినాడ జిల్లా ఎన్జీవో నేతలు డిమాండ్ చేశారు. స్థానిక ఎన్జీవో హోమ్‌లో జిల్లా పరిధిలోని 9 యూనిట్లతో కూడిన విస్తృత స్థాయి సమావేశం గుద్దటి రామ్మోహన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహన్‌రావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉద్యోగులకు ఆర్థికపరంగా రావలసిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి వేయాల్సిన పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ)ని 2023లోనే ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఇప్పటికీ పట్టించుకోలేదని మండిపడ్డారు. వేతన సవరణ జరగకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రావలసిన 5 డీఏలు, నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవులు, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించడంతో పాటు పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన జరిగే జేఏసీ సమావేశంలో తీసుకునే నిర్ణయాలు, కార్యాచరణను జిల్లావ్యాప్తంగా తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి పాలపర్తి మూర్తి బాబు మాట్లాడుతూ, ఉద్యోగుల శ్రేయస్సు, ఆర్థిక భద్రతే ధ్యేయంగా రాష్ట్ర నాయకత్వం ఇచ్చే ఏ పిలుపునైనా విజయవంతం చేసేందుకు జిల్లా ఉద్యోగ వర్గాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని తెలిపారు. న్యాయమైన హక్కుల సాధన కోసం ఎంతటి ఆందోళన కార్యక్రమాలకైనా వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సరేళ్ల చందర్‌రావు, జయకృష్ణ, పాండురంగారావు, రాంబాబు, ఎస్.వి. భారతి, జాయింట్ సెక్రటరీలు తిరగట్టి వెంకటరమణ, చార్లెస్ పాల్, శ్రీనివాసరావు, మహిళా విభాగం ఛైర్‌పర్సన్ దేవి, కన్వీనర్ గౌరీశ్వరితో పాటు కాకినాడ, కరప, ప్రత్తిపాడు, జగ్గంపేట, పిఠాపురం, ఏలేశ్వరం, తుని, సామర్లకోట, పెద్దాపురం యూనిట్ల అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, నాగేశ్వరరావు, వినోద్, రాఘవ, సత్యనారాయణ, ప్రభాకర్‌రావు, సురేష్, రాజు, క్రాంతి, కుమార్, శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశం చివరలో ఉద్యోగుల హక్కుల సాధనకై నినాదాలు చేశారు.

# కూటమి సారధ్యంలో విద్యార్థులకు నాణ్యమైన వసతి, విద్య

### - ప్రభుత్వం సమకూర్చిన దుప్పట్లు, దుస్తుల పంపిణీ చేసిన కుడుపూడి సత్తిబాబు

రాజమహేంద్రవరం: స్థానిక మూడో వార్డు వై జంక్షన్ సమీపంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహంలో ప్రభుత్వం సమకూర్చిన దుప్పట్లు, చొక్కాలు, నైట్ ట్రాక్ ప్యాంట్లను రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కుడుపూడి సత్తిబాబు గారు విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలురతో ఆయన మాట్లాడి, వారికి అందుతున్న భోజనం, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వసతి తదితర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహంలోని గదులు, వంటశాల, పరిసర ప్రాంతాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారో తెలుసుకుని, వాటిని రాజమహేంద్రవరం నగర ఎమ్మెల్యే శ్రీ ఆదిరెడ్డి శ్రీనివాస్ గారి సహకారంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని శ్రీ కుడుపూడి సత్తిబాబు గారు తెలిపారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగడానికి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోందన్నారు. విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారు ఆధ్వర్యంలో విద్యార్థులకు అత్యుత్తమ నైపుణ్యాలను అందించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో అనేక సంస్కరణ చేపట్టారన్నారు.



Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.



# సినీ కబుర్లు

## పవన్ స్టార్‌డమ్‌కు కొత్త నిర్వచనం.. గ్యాప్ ఉన్నా గ్రిప్ మాత్రం స్ట్రాంగ్!



ఒక స్టార్ హీరో కెరీర్‌ను సాధారణంగా ఆయన వరుస సినిమాలు, బాక్సాఫీస్ సక్సెస్‌లు, రిలీజ్‌ల సంఖ్య ఆధారంగా కొలుస్తుంటారు. కానీ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ విషయంలో మాత్రం ఈ లెక్కలు ఎప్పుడూ పూర్తిగా వర్తించవు. సినిమాల సంఖ్య తగ్గినా, సినిమాల మధ్య గ్యాప్ పెరిగినా, ఆయనపై ఫ్యాన్స్ లో ఉండే ఆసక్తి మాత్రం ఏమాత్రం తగ్గకపోవడం పవన్ స్టార్‌డమ్‌కు ఉన్న ప్రత్యేకతను మరోసారి గుర్తు చేస్తోంది. ఇప్పటి స్టార్ హీరోల ప్రపంచంలో సినిమా కేవలం ఒక ప్రాజెక్ట్ మాత్రమే. కానీ స్టార్ పేరు మాత్రం ఒక పెద్ద బ్రాండ్‌గా మారిపోయింది. పవన్ కళ్యాణ్ విషయంలో ఈ బ్రాండ్ సినిమా మాత్రమే కాకుండా రాజకీయాలు, వ్యక్తిత్వం, ఫ్యాన్స్ ఎమోషనల్ బాండింగ్ కూడా బలమైన పునాదులుగా నిలిచాయి. అందుకే ఆయన నుంచి కానీ, ఆయనకు సంబంధించిన వచ్చే చిన్న ఇన్ఫర్మేషన్ కూడా సోషల్ మీడియాలో భారీ డిస్కషన్‌కు దారితీస్తోంది. ముఖ్యంగా ఇటీవల పవన్ సినిమాలకు సంబంధించిన చిన్న హింట్‌లు కూడా అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతున్నాయి. పూర్తి అప్‌డేట్ రాకముందే సోషల్ మీడియాలో ఏర్పడే హైప్ చూస్తే, పవన్ క్రేజ్ ఇంకా ఎంత బలంగా ఉందో అర్థమవుతుంది. ఒక చిన్న పోస్టు లేదా సంకేతం కూడా ఫ్యాన్స్ మూడ్‌ను మార్చగలగడం సాధారణ స్టార్‌డమ్ కాదు. ఒక సినిమా సక్సెస్ సాధించిన తర్వాత సెకండ్ పార్ట్ కోసం ఫ్యాన్స్ చూపించే ఆసక్తి మేకర్స్‌పై కొత్త బాధ్యతను పెడుతోంది. ముఖ్యంగా ఓజీ వంటి బ్రాండ్ మట్టూ ఏర్పడిన అంచనాలు, దాని తర్వాతి జర్నీపై సహజంగానే మరింత ఒత్తిడిని తీసుకొస్తున్నాయి. ప్రేక్షకులు ఇప్పుడు కేవలం మరో సినిమా మాత్రమే కాకుండా, భారీ ప్రపంచం, సీక్వెల్ కథనం, మరింత భారీ అనుభూతిని కోరుకుంటున్నారు. ఇక్కడే పవన్ కళ్యాణ్ స్టార్‌డమ్‌కు మరో స్పెషాలిటీ కనిపిస్తోంది. అభిమానులు కేవలం సినిమా రిలీజ్ కోసం ఎదురుచూడరు. ఆయనకు సంబంధించిన ప్రతి డెసిషన్, ప్రతి కొత్త ప్రాజెక్ట్, ప్రతి అనౌన్స్‌మెంట్‌ను తమదైన ఎమోషనల్‌తో స్వీకరిస్తారు. నిరాశలో ఉన్న ఫ్యాన్స్‌ను ఒక్క చిన్న హింట్ కూడా ఎగ్జైట్‌మెంట్‌లోకి తీసుకెళ్లగల శక్తి ఈ స్టార్ బ్రాండ్‌కు ఉంది. అందులో భాగంగానే పవన్ బర్త్ డే సందర్భంగా ఓజీ డైరెక్టర్ సుజీత్ పోస్ట్ చేస్తూ ఇచ్చిన హింట్ ఇప్పుడు పవన్ ఫ్యాన్స్ ను మరింత ఎగ్జైట్ చేస్తోంది. పవన్ బర్త్ డే కు సుజిత్ ఎలాంటి ట్రీట్ ఇవ్వబోతున్నాడనేది తెలుసుకోవడానికి ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఎక్కువ సినిమాలు చేయడం కంటే వాటితో ఇంపాక్ట్ క్రియేట్ చేయడం ముఖ్యమని, రెగ్యులర్ గా స్క్రీన్‌పై కనిపించకపోయినా ఫ్యాన్స్ గుండెల్లో స్థానం నిలబెట్టుకోవచ్చని పవన్ కళ్యాణ్ స్టార్‌డమ్ నిరూపిస్తోంది. అందుకే ఆయన కెరీర్‌ను కేవలం బాక్సాఫీస్ లెక్కలతో కొలవడం కష్టం. సినిమా, పాలిటిక్స్, ఫ్యాన్స్ కల్చర్.. ఈ మూడు కలిసి పవన్ కళ్యాణ్‌ను ఇప్పుడు కేవలం హీరోగా కాకుండా ఒక స్పెషల్ బ్రాండ్‌గా మార్చాయి. అదే ఆయన స్టార్‌డమ్‌కు కొత్త నిర్వచనం.

## వదినమ్మ చైతన్య కోసమే ఈ వంటకాలు చేసారా? శోభితకు ప్రశ్న!

అక్కినేని కోడలు, ప్రముఖ నటి శోభిత ధూళిపాళ్ల సోషల్ మీడియా క్వీన్ గా అభిమానులకు నిరంతరం టచ్ లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేసిన ప్రత్యేకమైన ఫోటోషూట్ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది. తనదైన మార్కు వెరైటీ స్టైల్, తత్వంతో కూడుకున్న ఆలోచనలు కలగలసిన ఈ పోస్ట్ అభిమానులను, సినీ ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో రోజువారీ వర్కౌట్ల కోసం శోభిత ఎంతగా శ్రమిస్తారో అర్థమవుతోంది. అదే సమయంలో ఇంట్లో తయారు చేసిన రుచికరమైన ఆంధ్రా భోజనం.. సాధారణ సెల్ఫీలు కూడా ఆకట్టుకున్నాయి. ఈ పోస్ట్ తో ఒక స్టార్ హోదాను అనుభవిస్తూనే మరోవైపు ఎంత సాధారణంగా ఉండవచ్చో శోభిత నిరూపించారు. ఈ పోస్ట్‌లో అందరి దృష్టినీ ఆకర్షించిన ముఖ్య విషయం.. శోభిత తన మూలాలను మర్చిపోకుండా ప్రదర్శించిన తీరు... పళ్లు తోముకోవడానికి సాంప్రదాయకంగా వాడే వేప పుల్లతో ఉన్న ఫోటోగ్రాఫ్ నెటిజనుల్లో పెద్ద చర్చగా మారింది. అలాగే ముద్దపప్పు, బంగాళాదుంప వేపుడు వంటి ఉత్తరాంధ్ర శైలి భోజనం ఫోటోలు నెటిజన్లను ఎంతో ఆకట్టుకున్నాయి. విదేశాల్లో లేదా పెద్ద వేదికలపై మెరిసే నటి అయి ఉండి కూడా తన ప్రాంతపు అలవాట్లను, సంప్రదాయాలను షేర్ చేయడానికి ఇష్టపడటం చూస్తుంటే.. శోభితపై అభిమానులకు మరింత గౌరవాన్ని పెంచింది. ఈ పోస్ట్‌లోని ఫోటోలతో పాటు అదనంగా జోడించిన తత్వచింతన వ్యాఖ్యలు కూడా ఆలోచింపజేసేలా ఉన్నాయి. --మనల్ని అర్థం చేసుకోని వారికి వివరణలు ఇస్తూ సమయం వృధా చేసుకోవడం కంటే మౌనంగా ఉండిపోవడమే మేలు-- అనే ఆలోచనపై కామెంట్ సెక్షన్‌లో పెద్ద చర్చ జరిగింది. ఎవరికీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదనే శోభిత స్వతంత్ర భావాలను, ఆలోచనా విధానంలోని పరిణతిని అభిమానులు ఎంతో సమర్థించారు. నటుడు నాగచైతన్యతో వివాహం తర్వాత వచ్చిన పోస్ట్ కావడంతో అక్కినేని అభిమానుల నుంచి .. సినీ వర్గాల నుంచి ఈ పోస్ట్‌కు విశేష స్పందన లభించింది. చైతూ అన్నయ్య చాలా అదృష్టవంతుడు.. వదిన గారు చైతన్య కు వంట చేశారా? అంటూ అభిమానులు సరదా కామెంట్లు చేశారు. తమ కుటుంబంలోకి కొత్తగా వచ్చిన సభ్యురాలిగా శోభితను అభిమానులు ఎంతో ఆప్యాయంగా -వదిన- అని సంబోధిస్తూ తమ ప్రేమాభిమానాలను చాటుకున్నారు. కామెంట్ సెక్షన్లో అభిమానులు అడిగిన ప్రశ్నలకు శోభిత స్వయంగా స్పందిస్తూ చమత్కారంగా సమాధానాలు ఇవ్వడం విశేషం. స్టార్ హోదా ఉన్నా.. అభిమానులతో ఎంతో సరదాగా, స్నేహపూర్వకంగా మాట్లాడటం.. పలకరింపులతో శోభిత వారికి మరింత దగ్గరయ్యారు. ఈ విధంగా ఒక సాధారణ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా శోభిత తన ప్రత్యేక శైలిని, ఆకట్టుకునే వ్యక్తిత్వాన్ని మరోసారి నిరూపించుకున్నారు. శోభిత ధూళిపాళ్ల 2026లో హిందీ, తెలుగు ప్రాజెక్ట్‌లతో పాటు డిజిటల్ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లపై విడుదలయ్యే ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ముఖ్యంగా దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన మలయాళ పీరియడ్ యాక్షన్ యాంటిసిపేటెడ్ మూవీ -కురుప్ 2- కి సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు.. తనకి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన వెబ్ సిరీస్ -మేడ్ ఇన్ హెవెన్- సిరీస్ తదుపరి విశేషాల గురించిన నిర్మాణ పనుల్లో బిజీగా ఉన్నారు. వివాహం తర్వాత కూడా ప్రాధాన్యత ఉన్న వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ బాలీవుడ్, సౌత్ చిత్రసీమ రెండింటిలోనూ తనదైన శైలిలో నటిగా ముందుకు సాగుతున్నారు.





## 2026 ఇండియా టాప్ 10లో తండ్రి కొడుకులు 2026 ఇంకా పూర్తికాలేదు.



2026 ఇంకా పూర్తికాలేదు. కానీ సెప్టెంబర్ మొదటి వారం వరకు వచ్చిన ఇండియా నెట్ కలెక్షన్స్ చూస్తే చిరంజీవి, రామ్ చరణ్ ఇద్దరూ టాప్ 10లో ఉన్నారు. తెలుగు నుంచి ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్న సినిమాలు పెద్ది, మన శంకర వరప్రసాద్ గారు. రామ్ చరణ్ సినిమా నాలుగో స్థానంలో ఉంటే, చిరంజీవి సినిమా ఆరో స్థానంలో ఉంది. ఒకే ఏడాది తండ్రి, కొడుకు సినిమాలు ఇలా టాప్ 10లో కనిపించడం మెగా ఫ్యామిలీకి స్పెషల్ రికార్డ్ అనే చెప్పాలి. ‘పెద్ది’ ఇండియాలో రూ.244.64 కోట్ల నెట్‌తో ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉంది. ‘ఆర్ఆర్ఆర్’ తర్వాత చరణ్ సోలో సినిమాలపై భారీ అంచనాలు వచ్చాయి. కానీ ‘గేమ్ ఛేంజర్’ ఆశించిన ఫలితం ఇవ్వలేదు. ఆ తర్వాత వచ్చిన ‘పెద్ది’ మాత్రం రూ.200 కోట్ల ఇండియా నెట్ దాటి చరణ్‌కు మళ్లీ పెద్ద థియేట్రికల్ నెంబర్ ఇచ్చింది. ఇప్పటివరకు 2026లో ఇండియా నెట్ పరంగా తెలుగు సినిమాల్లో ఇదే ముందుంది. చిరంజీవి ‘మన శంకర వరప్రసాద్ గారు’ రూ.218.47 కోట్లతో ఆరో స్థానంలో కొనసాగుతోంది. సీనియర్ హీరో సినిమాకు ఈ స్థాయి ఇండియా నెట్ రావడం చిన్న విషయం కాదు. పైగా ఇది పాన్ ఇండియా రిలీజ్ కూడా కాదు. తెలుగులో మాత్రమే వచ్చింది. ఇక చరణ్ సినిమాకు రెండు స్థానాల వెనకే చిరు ఉండటం ఈ లిస్ట్‌లో మరో ఇంట్రెస్టింగ్ పాయింట్. ఇక ఐదో స్థానంలో ఉన్న ‘టాక్సిక్’ ఉంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల రిలీజ్ అయ్యింది. ఇంకా బాక్సాఫీస్ వద్ద కొనసాగుతోంది. అలాగే టాప్ 10లో హిందీ, హాలీవుడ్, తమిళం సినిమాలు కూడా ఉన్నాయి. ఇండియాలో ఇప్పటివరకు అత్యధిక నెట్ కలెక్షన్స్ అందుకున్న సినిమాలు ఇవే.. 1. దురంధర్ 2: రూ.1,149.30 కోట్లు 2. స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే: రూ.492.06 కోట్లు 3. బోర్డర్ 2: రూ.329.43 కోట్లు 4. పెద్ది: రూ.244.64 కోట్లు 5. టాక్సిక్: రూ.221.55 కోట్లులిలి 6. మన శంకర వరప్రసాద్ గారు: రూ.218.47 కోట్లు 7. జన నాయకన్: రూ.198.29 కోట్లు 8. కరుప్పు: రూ.198.18 కోట్లు 9. ది ఒడిస్సీ: రూ.189.93 కోట్లు 10. భూత్ బంగ్లా: రూ.182.36 కోట్లు అయితే డిసెంబర్ వరకు ఇంకా చాలా పెద్ద సినిమాలు రావాల్సి ఉన్నాయి. వాటిలో కొన్ని ఈ టాప్ రికార్డులను బ్రేక్ చేసే అవకాశం ఉంది. రూ.200 కోట్ల మార్క్ దాటితే చిరు, చరణ్ స్థానాలు కూడా కిందకు వెళ్లొచ్చు. ప్రస్తుతం మాత్రం సెప్టెంబర్ మొదటి వరకు ఈ లెక్కల్లో ఇద్దరూ టాప్ 10లో ఉన్నారు. ఏడాది చివరికి కూడా ఇద్దరి పేర్లు అక్కడే ఉంటాయా లేదా అన్నది చూడాలి.

## దుల్కర్ సినిమా.. ప్రమోషన్స్ లేకపోవడం వెనుక అసలు కారణమేంటి?



‘మహానటి’ టైమ్ నుంచి తెలుగు ప్రేక్షకులు దుల్కర్ సల్మాన్‌ను తెలుగు హీరోగానే భావిస్తూ వస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే దుల్కర్ సీతారామం, లక్కీ భాస్కర్ వంటి సినిమాలు చేసి తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువ అయ్యాడు. దుల్కర్ నటించిన డైరెక్ట్ తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా మలయాళ, తమిళ సినిమాలు సైతం తెలుగులో మంచి వసూళ్లు సాధించిన దాఖలాలు ఉన్నాయి. అందుకే దుల్కర్ నటించిన ఏ భాష సినిమానైనా తెలుగులో విడుదల చేయడానికి పోటీ ఉంటుంది. తాజాగా దుల్కర్ ఐయామ్ గేమ్ అనే సినిమాలో నటించాడు. థ్రిల్లర్ ఎలిమెంట్స్‌తో రూపొందిన ఈ సినిమాను తెలుగులో పెద్ద ఎత్తున విడుదల చేస్తారని అంతా భావించారు. కానీ సైలెంట్‌గా చిన్న సినిమా స్థాయిలో విడుదల చేయడం ఆశ్చర్యంగా ఉందని దుల్కర్ సల్మాన్‌ను అభిమానించే తెలుగు ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దుల్కర్ సల్మాన్ హీరోగా నటించిన ఐయామ్ గేమ్... నహాస్ హిధాయత్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ స్వయంగా నిర్మించిన ‘ఐయామ్ గేమ్’ సినిమా ప్రపంచ వ్యాప్తంగా రేపు అంటే సెప్టెంబర్ 3న విడుదల కాబోతుంది. ఇతర రాష్ట్రాల పరిస్థితి గురించి పక్కన పెడితే తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా ఒకటి వస్తుంది అనే హడావిడి కూడా కనిపించడం లేదు. కనీసం సోషల్ మీడియాను రెగ్యులర్‌గా ఫాలో అయ్యే వారు సైతం ఐయామ్ గేమ్ మూవీనా? హీరో ఎవరు? అని ప్రశ్నిస్తున్న పరిస్థితి నెలకొంది. దుల్కర్ సల్మాన్‌కి ఉన్న క్రేజ్ ను ఉపయోగించుకుని సినిమాను అన్ని రకాలుగా పబ్లిసిటీ చేసి ఉంటే తప్పకుండా మంచి ఓపెనింగ్స్ నమోదు అయ్యేవి అనడంలో సందేహం లేదు. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా మొదటి రెండు మూడు రోజులు దుల్కర్ అభిమానులు కలెక్షన్స్ కురిపించే వారు.. కానీ సినిమాకు మినిమం ప్రమోషన్ లేకపోవడంతో అడ్వాన్స్ బుకింగ్ పెద్దగా జరగడం లేదు తెలుగులో ఐయామ్ గేమ్ మూవీ రిలీజ్... ఐయామ్ గేమ్ సినిమాను తెలుగులో అన్నపూర్ణ స్టూడియోస్ వారు విడుదల చేస్తున్నారు. సందీప్ గుణ్ణంతో కలిసి అన్నపూర్ణ స్టూడియోస్ తెలుగు డబ్బింగ్ రైట్స్ ను కొనుగోలు చేయడం జరిగిందట. అయితే ఇప్పటి వరకు వీరు పెద్దగా ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించలేదు. దుల్కర్ సల్మాన్ తన గత డబ్బింగ్ చిత్రాల ప్రమోషన్ కోసం హైదరాబాద్ వచ్చిన విషయం తెల్సిందే. అయితే ఈ సినిమా తెలుగు వర్షన్‌కు దుల్కర్ ఎక్కువ సమయం కేటాయించక పోవడానికి కారణం ఏమిటి అని కొందరు ప్రశ్నిస్తున్నారు. దుల్కర్‌తో కాకున్నా కనీసం సోషల్ మీడియా క్యాంపెయిన్, ప్రెస్ మీట్ వంటివి కూడా జరగలేదు కదా అనే అనుమానాలు వస్తున్నాయి. దుల్కర్ వంటి మంచి క్రేజ్ ఉన్న హీరో సినిమాను పబ్లిసిటీ చేయక పోవడం అనేది పెద్ద తప్పు అంటూ కొందరు విశ్లేషిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌లో దుల్కర్ సల్మాన్ మూవీ... దుల్కర్ సినిమాను అసలు అన్నపూర్ణ స్టూడియోస్ తెలుగులో విడుదల చేస్తుందా అనే అనుమానం కలుగుతుంది. దాంతో కొందరు అన్నపూర్ణ స్టూడియోస్ అఫిషియల్ ఎక్స్ ఖాతాకి వెళ్లి చూస్తే అక్కడ అడపా దడపా పోస్ట్‌లు కనిపిస్తున్నాయి. తామే విడుదల చేస్తున్నాము అన్నట్లు అందులో పేర్కొన్నారు. పోస్టర్స్ పై కూడా అన్నపూర్ణ స్టూడియోస్ లోగో ఉంది. కనుక తెలుగు డబ్బింగ్ వర్షన్ ను విడుదల చేస్తున్నది అన్నపూర్ణ స్టూడియోస్ అని తెలుస్తుంది. కానీ పబ్లిసిటీ మాత్రం పెద్దగా చేయక పోవడానికి కారణం ఏమై ఉంటుంది అనేది తెలియడం లేదని కొందరు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి దుల్కర్ సల్మాన్ కి ఉన్న ఇమేజ్‌తో సంబంధం లేకుండా రేపు విడుదల కాబోతున్న ఐయామ్ గేమ్ సినిమా ఎలా ఉంటుంది, ఏ మేరకు వసూళ్లు నమోదు చేస్తుంది అనేది చూడాలి. ఈ సినిమాలో కయాదు లోహర్ హీరోయిన్‌గా నటించడం విశేషం, జేక్స్ బెజోయ్ సంగీతాన్ని అందించాడు. దుల్కర్ స్టైలిష్ గెటప్‌లో కనిపించబోతున్నాడు. ఆయన అభిమానులకు కచ్చితంగా ఒక మంచి సినిమాగా ఐయామ్ గేమ్ నిలుస్తుందని దర్శకుడు నహాస్ హిధాయత్ చెబుతున్నాడు.

## రామాయణ : మరో దీపావళికే హనుమాన్ లీలలు?



బాలీవుడ్ ప్రేక్షకులతో పాటు దేశ వ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో ‘రామాయణ’ ఒకటి అనడంలో సందేహం లేదు. ఇప్పటి వరకు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో వచ్చిన సినిమాలన్నింటిలోకి ఖరీదైన మూవీగా రామాయణ గురించి చెప్పుకుంటున్నారు. రికార్డ్ స్థాయి బడ్జెట్‌తో రూపొందిన ‘రామాయణ’ సినిమా రికార్డులు బ్రేక్ చేయడం ఖాయం అంటున్నారు. సినిమాను రెండు లేదా మూడు పార్ట్‌లుగా విడుదల చేయబోతున్నట్లు ఇప్పటికే మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. మొదటి పార్ట్‌లో సీతారాముల పరిచయం, రావణుడి పరిచయం ఉండబోతున్నట్లు ఇప్పటికే విడుదలైన ట్రైలర్‌ను చూస్తే అర్థం అవుతోంది. ట్రైలర్‌లో ఎక్కువగా హనుమంతుడి ప్రస్థావన లేకపోవడంతో కొందరు సినీ ప్రేమికులు, ఆంజనేయుడిని ఆరాధించే వారు అసహనం వ్యక్తం చేశారు. రామాయణ పార్ట్ 1 లో హనుమంతుడి పాత్ర విషయమై ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. రామాయణంలో హనుమంతుడు ఎంట్రీ కోసం... రామాయణంలో హనుమంతుడి ఎంట్రీ సీతాదేవిని రావణుడు అపహరించిన తర్వాత ఉంటుంది. కొన్ని సినిమాల్లో బాల హనుమంతుడి గురించి చూపించినా ఈ సినిమాలో మాత్రం ఆ ఘట్టాలను చూపించే అవకాశం లేదు. కనుక ఈ సినిమాలో హనుమంతుడు మొదటి నుంచి కనిపించే అవకాశం లేదు. రామాయణ మొదటి పార్ట్‌లో రావణాసురుడు ఎప్పుడైతే సీతాదేవిని అపహరిస్తాడో అప్పటి వరకు చూపించబోతున్నారు. రాముడు, సీత విడి పోయే వరకు మొదటి పార్ట్ ఉంటుంది. అంటే మొదటి పార్ట్‌లో రాముడి జననం, బాల్యం, వివాహం చూపించబోతున్నారు. అలాగే దశరథుడు రాముడిని అరణ్యవాసం వెళ్లమని ఆజ్ఞాపించే సన్నివేశాలు ఉంటాయి. వీటన్నింటిలో హనుమంతుడి పాత్రతో అవసరం లేదు. కనుక ఈ దీపావళికి రాబోతున్న రామాయణ పార్ట్ 1 లో హనుమంతుడి లీలలు చూడబోవడం లేదని యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. రామాయణ పార్ట్ 1 విడుదల... చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న అనధికారిక సమాచారం ప్రకారం ‘రామాయణ’ పార్ట్ 1 చివరి అయిదు లేదా పది నిమిషాల వ్యవధిలో హనుమంతుడి పాత్రను దర్శకుడు పరిచయం చేయబోతున్నాడు. సీతాదేవిని రావణుడు అపహరించిన వెంటనే హనుమంతుడు ఉలిక్కి పడుతాడు. ఏదో అనర్థం జరిగిందని, దీనికి తన శ్రీరామ చంద్రుడు ఎంతగా కుమిలి పోతున్నాడో కదా అని హనుమంతుడు ఆవేదన వ్యక్తం చేసే సీన్ ఉంటుందనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. పార్ట్ పై హైప్ క్రియేట్ చేసే విధంగా హనుమంతుడి పాత్ర పరిచయం చాలా పవర్ ఫుల్‌గా, ఆసక్తికరంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి సెకండ్ పార్ట్‌లోనే హనుమంతుడి పూర్తి స్థాయి లీలు చూడబోతున్నామని తెలుస్తోంది. ఈ ఏడాది దీపావళికి రామాయణ మొదటి పార్ట్ రానుండగా, వచ్చే ఏడాది దీపావళికి రామాయణ రెండో పార్ట్ రాబోతుంది. రణబీర్ కపూర్, సాయి పల్లవి, యశ్ ముఖ్య పాత్రల్లో... రామాయణలోని హనుమాన్‌ను చూడాలంటే వచ్చే ఏడాది దీపావళి వరకు వెయిట్ చేయాల్సిందే. ఈ సినిమాలో హనుమంతుడి పాత్రను సన్నీ డియోల్ పోషించిన విషయం తెల్సిందే. ఇప్పటికే మొదటి పార్ట్ షూటింగ్ పూర్తి కాగా, రెండో పార్ట్ కు సంబంధించిన షూటింగ్ సైతం కొంత మేరకు పూర్తి చేసినట్లు చెబుతున్నారు. రాముడి పాత్రలో రణబీర్ కపూర్, సీత పాత్రలో సాయి పల్లవి నటించిన ఈ సినిమా కోసం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అత్యంత పవర్ ఫుల్ పాత్ర అయిన రావణాసురుడు పాత్రను కన్నడ స్టార్, టాక్సిక్ హీరో యశ్ పోషించడం విశేషం. అందుకే ఈ సినిమా బాలీవుడ్‌తో పాటు అన్ని భాషల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ అంచనాల నడుమ రూపొందిన ఈ సినిమా ఇప్పటివరకు కనీ విని ఎరుగని వసూళ్లు రాబట్టే అవకాశం ఉందని బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## రియలిజానికి భన్సాలీ మార్క్ గ్రాండియర్ తోడైతే?

భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే అత్యంత వైభవంగా, విజువల్ గ్రాండ్‌నెస్‌తో చారిత్రాత్మక చిత్రాలను తెరకెక్కించే దిగ్గజ దర్శక, నిర్మాత సంజయ్ లీలా భన్సాలీ. ఆయన నిర్మాణ సంస్థ -భన్సాలీ ప్రొడక్షన్స్- పతాకంపై రూపొందే ప్రతి ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలుంటాయి. ప్రస్తుతం భన్సాలీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, అలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న -లవ్ అండ్ వార్- చిత్రం తుదిదశకు చేరుకుంది. దీంతో భన్సాలీ నిర్మాణ సంస్థ పనుల్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సొంత నిర్మాణ భాగస్వామ్యంలో మరో భారీ హిస్టారికల్ ఎపిక్ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సంచలన ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించే బాధ్యతను డిజిటల్ స్పేస్‌లో -గ్రహణ్- సిరీస్‌తో ప్రశంసలు అందుకున్న ప్రతిభావంతుడైన దర్శకుడు రంజన్ చందేల్ కు అప్పగించడం విశేషం. యథార్థ సంఘటనలు, నేర పరిశోధనలు, సమాజానికి సంబంధించిన భావోద్వేగాలను అత్యంత సహజంగా తెరకెక్కించే రంజన్ చందేల్ మార్క్ స్టోరీ టెల్లింగ్‌ను భన్సాలీకి ఉండే లార్జర్ ద్యాన్ లైఫ్ విజువల్ స్కేల్‌తో జోడించడం సినిమాకు అతిపెద్ద ప్లస్ పాయింట్ కానుంది. అయితే ఈ చారిత్రక కథాంశం అప్పటికప్పుడు అనుకున్నది కాదు . దీని వెనుక కొంత కాలంగా బన్సా లీ అండ్ కో వర్క్ చేస్తోంది. దాదాపు ఏడాది కాలంగా రంజన్ చందేల్ - భన్సాలీలు సంయుక్తంగా కథా చర్చలు జరిపారు. తాజాగా పక్కాగా స్క్రిప్ట్ సిద్ధం అయిన నేపథ్యంలోనే అధికారిక వివరాలు బయటకు వచ్చాయి. స్క్రిప్ట్ పనులు పూర్తవ్వడంతో త్వరలోనే భారీ ప్రాజెక్టుకు సంబంధించిన నటీనటుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. రంజన్ చందేల్‌కు ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉంది. అనురాగ్ కశ్యప్ రూపొందించిన -రామన్ రాఘవ్ 2.0-, -ముక్కాబాజ్- చిత్రాలకు సహ-రచయితగా, అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేసిన రంజన్ -బామ్‌ఫాడ్- తో దర్శకుడిగా మారారు. ఘాశ్రీంశీ =ఘుఃు - జిమ్ కార్బెట్ రీక్రియేషన్.. ప్రియదర్శన్ మార్క్ కామిక్ థ్రిల్లర్! అటుపై 1984 సిక్కుల అల్లర్ల నేపథ్యంతో -గ్రహణ్- సిరీస్ తెరకెక్కించి విమర్శకుల ప్రశంసలందుకున్నారు. ప్రస్తుతం రంజన్ చందేల్ -రంగబాజ్ సీజన్ 4- వెబ్ సిరీస్ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. అది పూర్తయిన వెంటనే భన్సాలీ ప్రాజెక్ట్‌పై దృష్టి పెట్టనున్నారు. సోర్సెస్ నుంచి అందుతోన్న సమాచారం ప్రకారం భారీ హిస్టారికల్ ఎపిక్ ప్రాజెక్ట్‌ను 2027 ప్రథమార్థంలో సెట్స్‌పైకి తీసుకెళ్లేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. షూటింగ్ కూడా ఏడాదికిపైగానే జరిగే అవకాశం ఉందంటున్నారు. అంతకు ముందు చేపట్టే నటీనటుల ఎంపిక కూడా అంత సులభంగా తేలే అంశం కాదు. భన్సాలీ ప్రొడక్షన్ లో సినిమా అంటే బోలెడంత గ్రౌండ్ వర్క్ జరుగుతుంది. నటీనటులంతా ఆయా పాత్రలకు పక్కాగా యాప్ట్ అవుతారంటేనే పట్టాలెక్కుతుంది. అటుపై నటీనటులకు వర్క్ షాప్స్ నిర్వహిస్తారు. ఈ ప్రోసస్ కే ఆరు నెలల వరకూ సమయం పడుతుంది.



GODAVARI BHAVISHATH
# VAARTHA
GODAVARI SPECIAL BULLITIN

## Anna Konidela Shares Heartfelt Birthday Wish For Pawan Kalyan



Andhra Pradesh Deputy Chief Minister Pawan Kalyan is celebrating his birthday today. Pawan Kalyan's wife Anna Konidela penned a heartfelt note on his birthday and shared a beautiful picture. She captioned the post, "Celebrating you today. You are in so many hearts, thoughts, and prayers – a beautiful reflection of how many lives you have touched and how much you have given to others. Happy Birthday!"

## Pawan Kalyan Receives Glowing Wishes From Celebs And Fan



Actor-politician Pawan Kalyan turned a year older today. He received birthday wishes online from his legion of fans. Many celebs took to social media to wish him a great year ahead. Notably, the second installment of the OG Universe was teased yet again by director Sujeeth Sign. An update will be provided in the evening, at 4:05 pm. The Deputy CM of Andhra Pradesh recently underwent a shoulder surgery. Another surgery is scheduled to be held later this year.

## Karthi, SJ Suryah Pray at Tiruchendur Temple for Sardar 2



Thoothukudi: Actors Karthi and SJ Suryah, along with actress Ashika, visited the Tiruchendur Subramanya Swamy Temple and offered prayers for the success of their upcoming film 'Sardar 2', which is scheduled to release on September 10. The Tiruchendur Subramanya Swamy Temple is one of the Six Abodes of Murugan (Arupadai Veedu), a group of six foremost and sacred Hindu temples dedicated to Lord Murugan. Film personalities and political leaders frequently visit the temple to seek blessings. During their visit, Karthi, S.J. Suryah and Ashika offered prayers at various shrines, including those of Lord Subramanya Swamy, Valli, Deivayanai, Lord Shanmugar, Lord Perumal, Lord Sathru Samhara Moorthy and Lord Dakshinamurthy.

After offering prayers, the actors stepped out of the temple, where devotees gathered to catch a glimpse of them. The crowd waved at Karthi and S.J. Suryah, who warmly waved back. As news of their arrival spread, a large number of fans and devotees gathered inside the temple complex, creating a brief bustle in the area. Meanwhile, the makers of 'Sardar 2' recently unveiled the trailer of the much-awaited sequel at a launch event in Chennai. 'Sardar 2' is the sequel to Sardar, a spy action thriller that featured Karthi in dual roles as a father and son. In the first film, Rajisha, Raashii Khanna, Chunky Pandey, Laila, Rithvik, Munishkanth, Avinash, Yugi Sethu and Balaji Sakthivel were there.

The sequel is produced by S. Lakshman Kumar and Ishan Saksena. Sardar was an Indian Tamil-language spy action-thriller film directed by P. S. Mithran and was produced by S. Lakshman Kumar under Prince Pictures. The film starred Karthi in a dual role alongside Raashii Khanna, Rajisha Vijayan, Chunky Pandey, Laila, Rithvik, Munishkanth, Avinash, Yugi Sethu and Balaji Sakthivel in pivotal roles. The film was a hit at the box office.

## TVK Govt to Drop FIRs Against Farmers, Teachers Who Protested During DMK Rule



Chennai: Tamil Nadu Chief Minister C Joseph Vijay on Wednesday announced a slew of measures in the state Assembly, including drinking water projects worth Rs 4,800 crore and the withdrawal of cases registered against farmers and teachers for peacefully protesting over their livelihood, rights and demands. Making the announcements under Rule 110, Vijay said the decisions were aimed at strengthening public welfare, improving essential services and protecting democratic rights.

Under the drinking water programme, the government will establish a 400 MLD desalination plant at Minjur to meet the requirements of North Chennai, Avadi, Ponneri and Minjur. A new Rs 500-crore scheme will also be implemented in Avadi Municipal Corporation to provide 24-hour drinking water supply to all households. The government has allocated Rs 1,000 crore to improve drinking water facilities in Madurai and Cuddalore municipal corporations, nine municipalities and 20 town panchayats. Another Rs 300 crore has been earmarked as the first phase for renovating 33 old combined drinking water schemes.

A Rs 410-crore project will also be implemented to enhance the capacity of the Chennai Kilpauk Water Treatment Plant. Vijay also announced the withdrawal of all cases registered against farmers and teachers between May 2021 and April 2026 for peacefully protesting for their livelihood, rights and legitimate demands. The government said the decision was taken on humanitarian grounds and in keeping with democratic principles.

"This government will stand by farmers and teachers and their just demands," Vijay said. He cited cases filed against farmers protesting the SIPCOT industrial estate in Tiruvannamalai district, including instances where farmers were booked under the Goondas Act. Vijay also referred to protests by farmers in Parandur against the proposed airport, where they had raised concerns over the loss of agricultural land, water bodies and livelihoods."All those cases also will be withdrawn. This move will further strengthen democratic rights and reinforce trust between common people and government," the Chief Minister said.

In another announcement, CM Vijay unveiled Waste-to-Energy projects in Tirunelveli and Salem municipal corporations. The Tirunelveli project will generate 9 MW at a cost of Rs 256 crore, while the Salem project will generate 10 MW at Rs 291 crore, taking the combined investment to Rs 547 crore. The Chief Minister also announced the digitisation of Driving Licences and Registration Certificates. Digital RCs for newly purchased vehicles will be available statewide from September 15, 2026, while those passing driving tests will receive digital licences on the same day from the same date. The digital documents will carry QR codes for electronic verification and can be downloaded and printed again if lost or damaged. Transport-related services will also gradually be brought under Anywhere Registration and Licensing. Meanwhile, the Assembly witnessed discussion over the ongoing protest by sanitary workers of the Greater Chennai Corporation. Leader of Opposition Udhayanidhi Stalin raised the issue of more than 2,000 workers protesting for 15 days at Ripon Buildings, seeking permanent employment, wage hikes, ESI and PF benefits and regularisation of contract workers. Minister Rajmohan said the government was working towards an amicable solution and that some files were ready.

## Who is Major Rishabh Singh Sambyal, India's National Crush, Who Retired



Since 2024, one of the most photographed people in India wasn't a film star or a cricketer. He was a soldier in uniform, standing a respectful step behind President Droupadi Murmu at official functions- Major Rishabh Singh Sambyal, whom the internet had crowned as the new male "National Crush." His story, though, is a lot more than viral clips. It's the story of a boy from a border district in Jammu who worked his way through some of the toughest gates in the Indian defence system, and then, at the peak of his fame, chose to walk away from it due to "personal reasons and family commitments," which he stated during an interview.

Sambyal comes from the Samba district of Jammu & Kashmir, and belongs to the Dogra Rajput family, and he was always interested in a life in uniform and joining the armed forces. Sainik School to the Indian Military Academy Sambyal was educated at a Sainik School, institutions built specifically to groom young students for the National Defence Academy. He studied at Sainik School Kapurthala in Punjab before preparing further at a defence academy in Jammu.

In 2013, he cleared the competitive NDA entrance exam, and a year later cracked the Services Selection Board interview to join the NDA's 133rd course in Pune. After roughly three years there, he moved to the Indian Military Academy in Dehradun for further training before being commissioned into the Army, a journey that is widely regarded as one of the most prestigious and demanding academic-to-military pipelines in the country. Elite 4 Para Special Forces Sambyal's early service included a stint with the Jat Regiment, where he first built his reputation, before he went on to join the elite 4 Para (Special Forces) - one of the Indian Army's most punishing units, built around counter-terrorism and high-risk covert operations that demand extreme physical and mental toughness.

Becoming the President's Aide-de- Camp The role that truly changed everything came a few years later, when Sambyal was appointed Aide-de-Camp (ADC) to President Droupadi Murmu. It's a posting reserved for a small pool of exceptionally disciplined, high-performing officers, and it comes with real responsibility, protocol management, security coordination, travel logistics, and being present at virtually every major ceremonial and diplomatic engagement the President attends. For the next couple of years, Sambyal was rarely out of frame at Rashtrapati Bhavan events, Republic Day functions, and state and international visits, always immaculately turned out and unfailingly composed.

How He Became the "National Crush" What made Sambyal, who is more than 6-foot-tall... handsome army man, different from the usual list of public figures and celebrities, was that he never tried to be one. His popularity built itself, clip by clip, and reels that went viral on social media. People noticed his sharp uniform and calm bearing under pressure, but what really won hearts were the small, human moments where he was seen handing the President his handkerchief when she was visibly moved, shielding her with an umbrella in the rain, sharing a warm word with her granddaughter, or exchanging a smile with her mid-speech or just trying to ensure that the children dont get too close to the President. None of it was scripted. All of it went viral. Somewhere in that flood of reels and screenshots, the label stuck- Major Rishabh Singh Sambyal, India's "National Crush." A Decision Four Months in the Making Then, at the height of that popularity, came the surprise. In mid August 2026, after roughly 12 years of service, Sambyal announced his premature retirement at just 30 years old. He has said it wasn't an easy call. He described it as the hardest decision of his life, made necessary by family commitments he never expected to have to prioritise over his career, and one he spent nearly four months quietly weighing before going public with it. The Army hasn't detailed the official reasons, but reports point to personal considerations rather than anything to do with his record or conduct, which by all accounts remains spotless. Before hanging up his uniform for good, he met President Murmu one last time at Rashtrapati Bhavan on 21 August 2026, later sending her photographs from the meeting along with a note of thanks for her guidance and blessings over his years as ADC.

What's Next for the Major? Barely days into civilian life, Sambyal admits he already misses the smell of sweat after a hard day, the uniform, the routine that structured over a decade of his life. But he isn't stepping back to disappear. He's said he's building something of his own, with an eye on inspiring young people who might be walking the same path he once did. In his first Q & A session he did on Instagram, where he received more than 13,000 questions about his life and chose to answer a few pertinent questions about his army life. About Marriage One question that was asked was whether he was married. Rishabh clearly mentioned that he was not married, had no intentions to marry as of now, and that he had no girlfriend either, which would have brought much relief to his female fans. He also cleared the air about a rumour that he was leaving the country to marry a foreigner and that there was no truth in it. LinkedIn Profile shows 'Open to Work' The former ADC who served in the Indian Army for a total of 12 years and was selected for one of the most prestigious assignments in the armed forces as the President's ADCs in March 2023, according to his LinkedIn profile, also mentions his key areas of expertise, including strategic leadership, risk and crisis management, tactical communication, and operational planning, and his commendations. And for those who missed the contact info section, his birth date is March 12th! Whatever comes next, Major Rishabh Singh Sambyal has already left behind a career most soldiers only dream of, and a very unusual kind of fame...

## Egypt Bus Crash Kills 16, Injures 28 In Sinai

A bus crash in Egypt's eastern Sinai Peninsula on Wednesday killed 16 people and injured 28 others, the health ministry reported. Twenty ambulances rushed to the scene of the accident, which occurred on the road between the popular tourist towns of Dahab and Nuweiba on South Sinai's eastern coast, the ministry said. Authorities said the injured were receiving medical care but did not say what caused the crash.

The area is a popular tourist destination, known for its marine biodiversity, natural beauty and mountain hiking trails. Car crashes are common in Egypt, and often blamed on reckless driving, poor maintenance and uneven law enforcement. Last year, nearly 6,000 people died in road accidents across the country, according to Egypt's state statistics agency.



## అభిమాన నాయకుడికి 1000 బైకులతో ర్యాలీ



యు కొత్తపల్లి సెప్టెంబర్ 2(జి ఎస్ బి వార్త ) : ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినాయకులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పిఠాపురంలో నిర్వహించబోయే బైక్ ర్యాలీకి యు కొత్తపల్లి మండలం నుంచి భారీ గా బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన పార్టీ కొత్తపల్లి మండల ఇన్‌చార్జ్ రావు అక్షయ్ మరియు గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో యండపల్లి జంక్షన్ నుంచి పిఠాపురం వరకు సుమారు 1000 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండలంలోని అన్ని గ్రామాల ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసేన సైనికులు, వీర మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వ్యవసాయ సాంకేతికతపై రైతు విజ్ఞాన యాత్ర...!



సామర్లకోట, సెప్టెంబర్ 2, జి ఎస్ బి వార్త : వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా పరిధిలో రైతులకు రైతు విజ్ఞాన యాత్రను బుధవారం నిర్వహించారు. సామర్లకోట, పెదపూడి, కాకినాడ మండలాలకు చెందిన 60 మంది రైతులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ పరిశోధనా స్థానం, పెద్దాపురం జీవన ఎరువుల తయారీ కేంద్రం, సామర్లకోట భూసార పరీక్ష కేంద్రం, సామర్లకోట విత్తనాభివృద్ధి మరియు అనుసరణాత్మక పరిశోధనా కేంద్రం, సామర్లకోట తదితర ప్రాంతాలను రైతులు సందర్శించారు. కాకినాడ వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కె. దుర్గాలక్ష్మి జెండా ఊపి రైతు విజ్ఞాన యాత్రను ప్రారంభించారు. ప్రాంతీయ పరిశోధనా స్థానం, పెద్దాపురం శాస్త్రవేత్త డాక్టర్ రామభద్రరాజు, ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శర్మ, శాస్త్రవేత్తలు సుధీర్, సుజాతలు వరి, మొక్కజొన్న పంటలకు సోకే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు, ఎరువుల యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తనాభివృద్ధి మరియు అనుసరణాత్మక పరిశోధనా కేంద్రానికి చెందిన వ్యవసాయ అధికారి బి. జ్యోతి వరి పంట యాజమాన్యంపై వివరించారు. భూసార పరీక్ష కేంద్రం సహాయ సంచాలకులు మాధవి, వ్యవసాయ అధికారులు పీకేవీ లక్ష్మి, విజయ్‌లు భూసార పరీక్షల ఉపయోగాలు, మట్టి నమూనాల సేకరణ విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం జీవన ఎరువుల తయారీ కేంద్రాన్ని రైతులు సందర్శించారు. వ్యవసాయ అధికారి పద్మ జీవన ఎరువులైన ఫాస్ఫేట్‌ను కరిగించే బ్యాక్టీరియా (పీఎస్‌బీ), అజోస్పిరిల్లం, పొటాష్‌ను విడుదల చేసే బ్యాక్టీరియా తదితర జీవన ఎరువుల వినియోగం, ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మండల వ్యవసాయ అధికారి వంగపండు మురళీధర్, వ్యవసాయ విస్తరణ అధికారులు రూప, కమల, రామకృష్ణ, గౌడ, గ్రామ వ్యవసాయ సహాయకులు అభి, జాయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చెరగని ముద్ర



కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా దూరమైనప్పటికీ ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలు, పంచిన ఆత్మీయత ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్‌సీపీ కాకినాడ సిటీ కో–ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కాకినాడలోని బాలాజీ చెరువు సెంటర్‌లో ఉన్న ఆయన కాంస్య విగ్రహానికి ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ద్వారంపూడి మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి విప్లవాత్మక సంక్షేమ పథకాలతో వైఎస్సార్ పేద ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాలకే కాకుండా యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయని, ప్రపంచవ్యాప్తంగా ఆయన పాలనా దక్షత ప్రశంసలు అందుకుందని గుర్తుచేశారు. వైఎస్సార్‌తో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకుంటూ, పార్టీ శ్రేణులంతా ఆయన ఆశయాలు, అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షురాలు సుంకర శివ ప్రసన్న, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, సిటీ మహిళా అధ్యక్షురాలు పసుపులేటి వెంకటలక్ష్మి, బీసీ సెల్ అధ్యక్షుడు వసుపల్లి కృష్ణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బళ్ల సూరిబాబు, మైనార్టీ అధ్యక్షుడు ఖాలీద్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భాషా, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు అల్లి రాజబాబు, జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు రాగిరెడ్డి అరుణ్ కుమార్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు మీసాల నికేష్, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్, మాజీ కార్పొరేటర్లు కంపర బాబీ, సంగని నందం, కొరిమిల్లి బాలప్రసాద్, లంకె గోపి, చిట్నీడి నారాయణమూర్తితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదల గుండె చప్పుడు మహానేత వైఎస్సార్



పెదపూడి(జి ఎస్ బి వార్త) : పేదల గుండె చప్పుడు మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి అని ఎంపీపీ కేతా తులసి కొనియాడారు. జి.మామిడాడ గ్రామంలో పార్టీ యువనేత చింతా దొరబాబు అధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కేత తులసి, పార్టీ శ్రేణులు వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమానికి వైఎస్సార్ అనేక పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. ఆయన బాటలో తనయుడు వైఎస్సార్సీపీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి దేశంలోనే చారిత్రత్మకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప వ్యక్తిగా నిలిచారన్నారు. ప్రతి ఏడాది నిర్వహించే విధంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని తులసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ లంక మున్ని, పార్టీ జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు నందిక ప్రమీళ, రాష్ట్ర ప్రచారకమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, మండల కన్వీనర్ గుత్తుల రమణ, పార్లమెంటు నియోజకవర్గం బీసీ సెల్ కన్వీనర్ కేతా శ్రీను, గ్రామ కన్వీనర్, కో కన్వీనర్ మేడపాటి తాతారెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసారెడ్డి, అనపర్తి నియోజకవర్గం గ్రామ పంచాయతీ విభాగం అధ్యక్షుడు సబ్బెళ్ల మోహన రెడ్డి , పీఏసీఎస్ మాజీ చైర్మన్ సబ్బెళ్ల అమ్మిరెడ్డి, కర్రి బుజ్జి, మాజీ ఎంపీపీ కర్రి శ్రీవెంకటరెడ్డి, తాడి కేదారీ బ్రదర్స్, పలివెల నాగేశ్వరరావు, మురమళ్ల గోవిందు. సబ్బెళ్ల సంజీవరెడ్డి, సబ్బెళ్ల సుధాకర్రెడ్డి, అనసూరి సుబ్రహ్మణ్యం, నందిక అబ్బులు, పలావ్ గోవిందు, కొట్టు శ్రీను, మేడపాటి శ్రీను, మేడపాటి రామారెడ్డి, మేడపాటి సుధాకర్ రెడ్డి, బాబి గారి వెంకటరెడ్డి, మేడపాటి పెద్దవీర, మేడపాటి బుల్లి సురయ్య, రామయ్య తండ్రి రమేష్, కర్రి విజయ్ రెడ్డి, సబ్బెళ్ళ భీమేశ్వర్ రెడ్డి ( భీము ) ,చింతా దొరబాబు యూత్, నాయకులు, పార్టీకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల కార్యక్రమానికి తరలివెళ్ళిన దేవస్థానం వైధిక బృందం



అన్నవరం, (జి ఎస్ బి వార్త), సెప్టెంబర్ – 2 : ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు విడుదల కార్యక్రమానికి గాను పాయకరావుపేట నియోజకవర్గం,పిఎల్ పురానికి అన్నవరం దేవస్థానం వైధిక బృందంతో ఈఓ ఎన్ ఎస్ చక్రధరరావు హాజరయ్యారు. ఈసందర్భంగా దేవస్థానం ప్రధానార్చకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గోదావరి జలాలు విడుదల సందర్భంగా జరిగిన జలహారతి కార్యక్రమంలో దేవస్థానం వైధిక బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అత్యంత భక్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్యదేవుని ప్రసాదం స్వీకరించి, హాజరైన మిగతా నాయకులకు పంచారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,కింజరపు అచ్చెయ్య నాయుడు,వంగలపూడి అనిత,అన్నవరం దేవస్థానం ప్రధానార్చకులు కోట సుబ్బయ్య, అర్చకులు ఇంద్రగంటి సుధీర్,వ్రత పురోహిత సూపర్వైజర్ నాగాభట్ల రవిశర్మ, చామర్తి కన్నబాబు, పాలంకి చిన్న పట్టాభితదితరులు ఉన్నారు.

## గొల్లగుప్పలో వైద్య శిబిరం ఏర్పాటు ముమ్మరంగా వైద్య సేవలు



రంపచోడవరం (జిఎస్ బి వార్త) : పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్ప గ్రామంలో మలేరియా కేసులు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో నిర్వహించిన ఫీవర్ సర్వేలెన్స్‌లో భాగంగా చేపట్టిన వైద్య శిబిరంలో క్లోరోక్విన్ మాత్రలు పంపిణీ చేసిన అనంతరం అస్వస్థతకు గురైన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని పోలవరం జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్ తెలిపారు. బుధవారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని కలెక్టర్ సందర్శించి, చికిత్స పొందుతున్న బాధితులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పరిస్థితికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గొల్లగుప్ప గ్రామంలో మలేరియా కేసులు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ఫీవర్ సర్వేలెన్స్‌లో భాగంగా హెల్త్ క్యాంప్ నిర్వహించినట్లు తెలిపారు. మలేరియా నివారణకు వైద్య ఆరోగ్య శాఖ ప్రోటోకాల్ ప్రకారం వయస్సుకు అనుగుణమైన మోతాదులో క్లోరోక్విన్ మాత్రలను పంపిణీ చేసినట్లు చెప్పారు. మాత్ర వేసుకున్న అనంతరం జమున (7) అనే బాలిక అపస్మారక స్థితికి చేరుకుని, రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు తగ్గడంతో అస్వస్థతకు గురైందన్నారు. వెంటనే బాలికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ దురదృష్టవశాత్తూ మృతి చెందినట్లు తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా గొల్లగుప్ప గ్రామానికి చెందిన 54 మందినీ భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు, ప్రస్తుతం 53 మంది (చిన్నారులు 48, పెద్దలు 5) చికిత్స పొందుతున్నారని తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎవరూ క్రిటికల్ లేదా డేంజరస్ పొజిషన్‌లో లేరని స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న మరో 17 మందికి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నామని, వారంతా కూడా సురక్షితంగా ఉన్నారని తెలిపారు. మృతి చెందిన బాలిక జమున (7 ఏళ్ళు) కు సంబంధించి వైద్య పరీక్షలు, పోస్టుమార్టం తదితర ప్రక్రియలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక వైద్య పరిశీలనల్లో బాలికకు కుటుంబపరంగా లేదా జన్యుపరంగా గుండెకు సంబంధించిన సమస్య ఉండి ఉండవచ్చని వైద్యులు అంచనా వేసినట్లు చెప్పారు. అటువంటి పరిస్థితిలో క్లోరోక్విన్ వినియోగం వల్ల కార్డియాక్ అరిథ్మియా ఏర్పడి ఉండే అవకాశం ఉందని వైద్యులు భావిస్తున్నప్పటికీ, దీనిపై పూర్తి స్థాయి క్లినికల్ నిర్ధారణ రావాల్సి ఉందని స్పష్టం చేశారు. క్లోరోక్విన్ మాత్రలను వయస్సుకు అనుగుణమైన డోసేజ్ ప్రకారమే పంపిణీ చేసినట్లు తెలిపారు. మందుల నాణ్యతకు సంబంధించి ఇప్పటికే నిర్వహించిన క్వాలిటీ కంట్రోల్ పరీక్షల నివేదికలు సంతృప్తికరంగా ఉన్నాయని చెప్పారు. మరింత స్పష్టత కోసం వినియోగించిన క్లోరోక్విన్ మాత్రల బ్యాచ్‌ను వైజాగ్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీకి పంపించినట్లు వెల్లడించారు. పరిస్థితిపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నిన్న రాత్రే సమీక్ష నిర్వహించి, అవసరమైన వైద్య చర్యలు చేపట్టాలని ఆదేశించారని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. కాకినాడ, రాజమహేంద్రవరం, విజయవాడ ప్రాంతాల నుంచి మూడు ప్రత్యేక ర్యాపిడ్ రెస్పాన్స్ వైద్య బృందాలు భద్రాచలం చేరుకుని బాధితులకు వైద్య సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ బృందాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పీజీ వైద్యులు, జనరల్ ఫిజీషియన్లు తదితర వైద్య నిపుణులు ఉన్నారని చెప్పారు. గొల్లగుప్ప గ్రామంలోని సుమారు 270 మంది ప్రజలందరికీ హెల్త్ ప్రొఫైల్‌ను సిద్ధం చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించి సికిల్ సెల్ ఎనీమియా తదితర ఇతర ఆరోగ్య సమస్యలు, కొమార్బిడిటీలను గుర్తించేందుకు వైద్య బృందాలు చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తోందని, బాధితులకు, గ్రామ ప్రజలకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్య బృందాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చింతూరు పీవో, సబ్ కలెక్టర్ శుభం నౌక్వల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి. సరిత, ప్రత్యేక వైద్య బృందాల సభ్యులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్--2026లో తూర్పుగోదావరి క్రీడాకారుల సత్తా

### 9 బంగారు, 20 రజత పతకాలతో. 29 పతకాలు సాధించిన క్రీడాకారులు అభినందించిన కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : అమరావతి ఛాంపియన్‌షిప్--2026 రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి 9 బంగారు, 20 వెండి పతకాలు కలిపి మొత్తం 29 పతకాలు సాధించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో యోగా, విలువిద్య, అథ్లెటిక్స్, వెయిట్‌లిఫ్టింగ్, బాక్సింగ్ క్రీడాంశాల్లో పాల్గొని ప్రతిభ చాటారు. అమరావతి ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్రవ్యాప్తంగా 12 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించిన నేపథ్యంలో జిల్లాకు చెందిన క్రీడాకారులు సాధించిన ఈ విజయం అభినందనీయమని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో క్రీడాకారులను కలెక్టర్ కీర్తి చేకూరి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు చూపిన ప్రతిభ గర్వకారణమని, క్రీడల్లో నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదలతో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. యువ క్రీడాకారులను ప్రోత్సహించడం ద్వారా వారి ప్రతిభకు తగిన వేదికలు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. క్రీడాకారుల విజయానికి కృషి చేసిన కోచ్‌లు, నిర్వాహకులను కూడా కలెక్టర్ అభినందించారు. యోగా విభాగంలో అత్యధికంగా 16 పతకాలు సాధించారు. ఇందులో 3 బంగారు, 13 వెండి పతకాలు ఉన్నాయి. ఖ–17 బాలుర ఆర్టిస్టిక్ పెయిర్--2లో కర్రి కార్తీక్ రామచంద్రారెడ్డి, మద్దూరి సంజయ్ కుమార్ బంగారు పతకం, ఆర్టిస్టిక్ గ్రూప్--5లో దొంగ ధనరాజ్, చెల్లింకుల దుర్గాశ్రీ వినయ్, కేత జయంత్ భార్గవ్, నిమ్మలపూడి పృధ్వీ మునిద్ర, పిల్లల నీల మేఘ శ్యామ్ వెండి పతకాలు సాధించారు. ఖ–17 బాలికల విభాగంలో వి. సత్విక సాంప్రదాయ ఈవెంట్‌లో వెండి, ఆర్టిస్టిక్ సోలోలో బంగారు పతకం సాధించగా, ఆర్టిస్టిక్ గ్రూప్--5లో ఎస్. లక్ష్మీ ప్రసన్న, కె. లక్ష్మి మనోజ, ఎస్. హేమశ్రీ, కె. సుప్రజ, ఎస్. జితేంద్రే వీర సాయి శ్రీ వెండి పతకాలు సాధించారు. ఖ–23 బాలికల ఆర్టిస్టిక్ పెయిర్--2లో జి. సౌజన్య రాణి, పి. సత్య వీర అను శ్రీ వెండి పతకం సాధించారు. విలువిద్యలో 5 పతకాలు (4 బంగారం, 1 వెండి) సాధించారు. ఖ–17 బాలుర కాంపౌండ్ ఇండివిడ్యువల్‌లో కుడప వెంకట ప్రద్యుమ్న బంగారు, గుడపాటి అనిర్వాన్ సాయి వెండి పతకాలు సాధించగా, కాంపౌండ్ టీమ్‌లో కుడప వెంకట ప్రద్యుమ్న, గుడపాటి అనిర్వాన్ సాయి, కాంతమనేని ఆదిత్ గౌతమ్ బంగారు పతకాన్ని సాధించారు. అథ్లెటిక్స్‌లో ఖ–23 బాలికల 5 కి.మీ. ఈవెంట్‌లో ఎం. అనుపమ వెండి పతకం సాధించారు. వెయిట్‌లిఫ్టింగ్‌లో ఖ–17 బాలుర 55 కేజీల విభాగంలో వై. భాను శ్రీనివాస్, 57 కేజీల విభాగంలో కె. హేమశ్రీ బంగారు పతకాలు, ఖ–23 బాలికల 61 కేజీల విభాగంలో కె. తరంగిని వెండి పతకం సాధించారు. దీంతో వెయిట్‌లిఫ్టింగ్‌లో 2 బంగారం, 1 వెండి పతకాలు లభించాయి.

బాక్సింగ్‌లో 4 వెండి పతకాలు సాధించారు. ఖ–17 బాలికల 46--48 కేజీల విభాగంలో పి. హర్షిణి, ఖ–23 బాలుర 55--60 కేజీల విభాగంలో ఏ. శ్రీ వీరవినయ్, ఖ–23 బాలికల 48--51 కేజీల విభాగంలో కె. సింధు, 51--54 కేజీల విభాగంలో కె. కుసుమ గంగా కుమారి వెండి పతకాలు సాధించారు.

ఈ కార్యక్రమంలో డి.ఎం.ఎం. శేషగిరి, డీఎస్‌డీఓ, కె. శ్రీధర్ రెడ్డి, యోగా అసోసియేషన్ కోచ్, రాజేష్ ఆర్చరీ కోచ్, పీడీఎస్, ప్రైవేట్ కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వ్యవసాయేతర భూమి (నాలా) రుసుముల బకాయిలు తక్షణ చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్.



అమలాపురం (జిఎస్ బి వార్త) : వ్యవసాయేతర భూమి (నాలా) రుసుముల బకాయిల వసూళ్లపై అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం అమరావతి రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పది జిల్లాల జిల్లా కలెక్టర్లతో నాలా రుసుములు, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసిన కేసులపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలెక్టర్ అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలా అనుమతులు పొందినప్పటికీ రుసుములు పూర్తిగా చెల్లించని కేసులు, పాక్షికంగా మాత్రమే చెల్లించిన కేసులను గుర్తించి బకాయిల వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ రికార్డుల్లో నమోదైన వివరాలు, క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులు ఒకే విధంగా ఉండేలా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలు, గ్రామ కంఠం పరిధిలోని భూములను స్పష్టంగా వర్గీకరించి జాబితాలు రూపొందించాలని ఆదేశించారు. వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతర భూమిగా మారిన ప్రతి కేసుకు సంబంధించి భూమి విస్తీర్ణం, మార్పిడి వివరాలు, చెల్లించిన నాలా రుసుములు, చెల్లించాల్సిన బకాయిలను పక్కాగా లెక్కించాలని తెలిపారు. డివిజన్ల వారీగా ఆర్డీవోలు, తహసీల్దార్లు సమర్పించిన నివేదికలను పరిశీలించి బకాయిలు ఉన్న వారి వివరాలతో డ్రాఫ్ట్ నోటీసులు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎటువంటి జాప్యం లేకుండా సంబంధిత బకాయిదారులకు నోటీసులు జారీ చేసి, నిబంధనల ప్రకారం నాలా రుసుములను వసూలు చేయాలని స్పష్టం చేశారు. నోటీసుల జారీ, రికార్డుల క్రమబద్ధీకరణ, బకాయిల వసూళ్లకు సంబంధించిన ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి రావాల్సిన నాలా రుసుముల వసూళ్లలో నిర్లక్ష్యం వహించకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. ఖోమ్. నైడియా దేవి, జిల్లా రెవెన్యూ అధికారి వి. సుబ్బారావు, అమలాపురం ఆర్డీవో ఎం. సరళావతి, డిప్యూటీ కలెక్టర్ కె అచ్యుత కుమారి, సమాచార పౌర సంబంధాల శాఖ సిహెచ్ శ్రీనివాస్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కరప లో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు - క్రీడాకారులకు బహుమతులు



కరప (జిఎస్ బి వార్త): ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రం కరప శ్రీ నక్క సూర్యనారాయణమూర్తి హై స్కూల్ గ్రౌండ్ లో గ్రామమాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముద్రగడ రమేష్ ముఖ్య అతిథిగా గా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఏ ఎం సి చైర్మన్ ముద్రగడ రమేష్ చేతుల మీదుగా క్రీడాకారులకు రన్నింగ్ షూస్ వాలీబాల్, వాలీబాల్ నెట్ లను అందజేశారు. క్రీడలలో ఉత్తమ ప్రదర్శన చేసిన క్రీడాకారులు వెంకట సత్య వీరేష్, అలేఖ్య, మణి జ్యోతి, శ్రీ కుసుమాంజలి, మీనాక్షి, వీర వెంకటలక్ష్మి, స్నేహ వర్షిత అమృతవల్లి, సాక్షిత, షణ్ముఖ ప్రియా, గాయత్రిలకు మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, కరప జనసేన పార్టీ ప్రెసిడెంట్ పేకేటి దుర్గాప్రసాద్, ,జనసేన సీనియర్ నాయకులు దేవు వీరేష్,లకమను సురేష్, కూనపురెడ్డి శ్రీను, వేపకాయల తణుకుల రాజు, చిన్నారి శ్రీను, సానా శివ క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఉద్యోగులతో రెవెన్యూ సిబ్బంది నిరసన




రంపచోడవరం, సెప్టెంబర్, 2 (జిఎస్ బి వార్త): రాష్ట్ర ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం కొరకు రెవెన్యూ ఉద్యోగులతో పాటు రెవెన్యూ సిబ్బంది తో పాటు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు సిబ్బంది ముందుకు రావాలని పోలవరం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ భాష పేర్కొన్నారు. బుధవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏపీ జెఏసి అమరావతి ఉద్యమ కార్యాచరణలో భాగంగా ది:-01-09-2026, 05-9-2026 ఐదు రోజులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించడం పోలవరం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ భాష పేర్కొన్నారు.

ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ భాష మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వివిధ రకాలైన డిమాండ్లను సాధించుటకు రాష్ట్ర అధ్యక్షుల వారి సూచనల మేరకు ప్రతిరోజు నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలుపుతూ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించి జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగుల వివిధ రకాలైన డిమాండ్లను సాధించుకునే వరకు ప్రస్తుతం నల్ల బ్యాడ్జీలతో ఈనెల ఒకటో తారీకు నుండి రెండో తారీకు వరకు నిరసనలు తెలుపుతూ విధులకు హాజరవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నెల ఒకటో తారీకు నుండి ఐదో తారీకు వరకు నల్ల బ్యాడ్జీలతో పోలవరం జిల్లాలోని ప్రతి రెవెన్యూ కార్యాలయంలో నిరసనలు చిహ్నముగా నల్ల బ్యాడ్జీలు ధరించడం జరుగుతుందని అదేవిధంగా రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు వారి సూచనలు పాటించుచు తదుపరి కార్యాచరణ సూచనలు వచ్చిన వెంటనే తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు డిప్యూటీ తాసిల్దార్ వెంకటేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్‌లో విద్యార్థి మెట్లలో జారిపడి కాలుకు దెబ్బ



రంపచోడవరం, సెప్టెంబర్ 2 :-(జిఎస్ బి వార్త) : పోలవరం జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో, ఆశ్రమ జూనియర్ కళాశాలలో చదువుచున్న విద్యార్థులు స్కూలు భవనాల నుండి దిగేటప్పుడు ఎక్కేటప్పుడు మెట్ల మార్గాలలో కొద్దిగా జాగ్రత్త వహించాలని పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం రంపచోడవరం గిరిజన సంక్షేమ శాఖ జూనియర్ కళాశాల లో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న పాప అనే విద్యార్థి మెట్లలో జారిపడి కాలుకు కొద్దిగా దెబ్బ తగిలిందని తెలిసిన వెంటనే జిల్లా జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ స్పందించి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించడం జరిగింది. ఈ విద్యార్థికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసి మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యాధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు :

## పిఠాపురానికి పోటెత్తిన జనసైనికులు





కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పిఠాపురంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు కాకినాడ పరిసర ప్రాంతాల నుంచి జనసైనికులు, వీరమహిళలు భారీ ఎత్తున బైక్ ర్యాలీలతో పిఠాపురానికి తరలివచ్చారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ నివాసం వద్ద నుంచి మొదలైన బైక్ ర్యాలీతో పాటు కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నేతృత్వంలో వేలాది మంది కార్యకర్తలు తరలివెళ్లారు. కాకినాడ – పిఠాపురం ప్రధాన రహదారి మొత్తం పవన్ కళ్యాణ్ భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, పార్టీ జెండాలతో సందడిగా మారింది. యువజన సంఘం లోగో ఆవిష్కరణ పిఠాపురంలోని ఆర్.ఆర్.బి.హెచ్.ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రధాన వేదికపై పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నూతన 'యువజన సంఘం' లోగోను స్క్రీన్‌పై ప్రదర్శించి, లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. 'జై కొట్టు–చేయి కలుపు' నినాదంతో ప్రారంభమైన ఈ యువజన సంఘం ద్వారా అన్ని రంగాల్లోని యువతకు, జనసైనికులకు క్రియాశీలక భాగస్వామ్యం కల్పిస్తామని స్పష్టం చేశారు. అధినేత పుట్టినరోజు సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు), రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్, కుడా (ఖఖణూ) ఛైర్మన్ తుమ్మల రామస్వామి (సత్య) తదితర ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవనశైలి మార్పులతోనే పీసీఓడీ, ఊబకాయం సమస్యలకు చెక్ : డాక్టర్ విద్యా శోభి



కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : ఆహార నియమాలు పాటిస్తూ, జీవనశైలిలో మార్పులు చేసుకోవడం ద్వారా పీసీఓడీ (¡జుణ¡జూ), ఊబకాయం వంటి సమస్యలను సులభంగా అధిగమించవచ్చని ప్రముఖ గైనకాలజిస్ట్, గైనకాలజిస్ట్ సొసైటీ సౌత్ జోన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విద్యా శోభి పేర్కొన్నారు. కాకినాడలోని హోటల్ రాయల్ పార్క్‌లో స్థానిక గైనకాలజీ సొసైటీ ఆధ్వర్యంలో 'పీసీఓఎస్ ఓ ఒబెసిటీ' అనే అంశంపై నిర్వహించిన నిరంతర వైద్య విద్య (జవీజు) సదస్సు విజయవంతంగా జరిగింది. కాకినాడ గైనకాలజిస్ట్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎ.ఎల్. సత్యవతి అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు సొసైటీ ట్రెజరర్ డాక్టర్ విజేత స్వాగతోపన్యాసం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ విద్యా శోభి ఇతర ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సదస్సులో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సరస్వతి 'ఊబకాయం – ఒక నిశ్శబ్ద అంటువ్యాధి' అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్ విద్యా శోభి 'పీసీఓఎస్ ప్రస్తుత పోకడలు – నిర్వహణ'పై కీలకోపన్యాసం చేస్తూ.. వైద్య చికిత్సలతో పాటు రోగులు తమ అలవాట్లను, ఆహార విహారాలను క్రమబద్ధీకరించుకోవడం ఎంతో కీలకమని స్పష్టం చేశారు. అలాగే వైద్యులు గైనకాలజిస్ట్ సొసైటీలో సభ్యులుగా చేరి ఆధునిక వైద్య పరిజ్ఞానాన్ని, సంస్థ అందించే ప్రయోజనాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ విద్యా శోభిని డాక్టర్ ఎ.ఎల్. సత్యవతి, డాక్టర్ మాధవి, డాక్టర్ విజేత, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, డాక్టర్ కరుణ, డాక్టర్ చిక్కాల సరోజిని తదితరులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక గైనకాలజిస్టులు, సొసైటీ సభ్యులు, కార్యక్రమ స్పాన్సర్ లూపిన్ ఫార్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా వినాయక నిమజ్జనోత్సవాలు :

## కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్



కాకినాడ సిటీ సెప్టెంబర్ 2 జి ఎస్ బి వార్త : వినాయక నిమజ్జనోత్సవాలను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా క్రమశిక్షణతో నిర్వహించాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఐపీఎస్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డీజేలపై నిషేధం -- భక్తి గీతాలకే ప్రాధాన్యం: ఊరేగింపుల్లో అసభ్యకర పాటలు, అశ్లీల నృత్యాలు, డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. కేవలం భక్తి గీతాలు మాత్రమే వినిపించాలి. నిమజ్జన ఊరేగింపులలో మద్యం సేవించి పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు శాఖ నిర్దేశించిన రూట్ మ్యాప్‌లలోనే ర్యాలీలు కొనసాగాలని, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా సమయపాలన పాటించాలని ఆదేశించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్యారోగ్య, అగ్నిమాపక శాఖలు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి. నిమజ్జన ప్రాంతాల్లో సరిపడా క్రేన్లు, క్రేన్ ఆపరేటర్లు, గజ ఈతగాళ్లను 24 గంటలూ షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంచాలి. జిల్లా వ్యాప్తంగా పండుగను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేసేందుకు ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డాక్టర్ మహంతి కిషోర్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. అనిత, ఎస్‌బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, నగర సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ఎం. నాగ దుర్గారావు, డి. కృష్ణ చైతన్య, కె.వి.ఎస్. సత్యనారాయణ, పి. సునీల్ కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఎన్. రమేష్, డి. రామారావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ వి. శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

రాజమహేంద్రవరం : సమిష్టిగా డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని కొవ్వూరు సీఐ విజయ్ కుమార్ పిలుపు నిచ్చారు.కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పి యమ్ పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు యూనిట్,రెడ్ క్రాస్ జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు పోతుల సత్య వర ప్రసాద్ అధ్యక్షతన కొవ్వూరు మండలంలోని

మద్దూరు గ్రామంలో ఇటీవల డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు "వికసిత్ భారత్ నిర్మాణానికి డ్రగ్స్ రహిత యువతే పునాది" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. డ్రగ్స్ పీడ వదలాలని జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు వివరించారు. జిల్లా కార్యదర్శి దేవానందం, రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి జి. మహాలక్ష్మి, సభ్యులు బి. పద్మావతి, ఈగల్ టీమ్ ఎస్ఐ లోవరాజు రూరల్ ఎస్ఐ శ్రీ హరి, గ్రామ సర్పంచ్ ఉప్పులూరి బాబ్జి, కోపరేటివ్ అధ్యక్షులు నాయుడు వీర్రాజు, మండల కార్యదర్శి పాండ్రాకుల వీర వెంకట సత్యనారాయణ, వీర వెంకట రావు, సాయి, కాశిం,వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# భూపతిపాలెం లో విద్యా విప్లవానికి శ్రీకారం

## భూపతిపాలెంలో ఐదు వందల ఎకరాల్లో జాతీయస్థాయి విద్యా కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు

## కంచి పీఠం ప్రతినిధుల స్థల పరిశీలన - ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ కు అత్యంత అనుకూలమని ప్రశంస



జగ్గంపేట, గోకవరం సెప్టెంబర్ 2: జి ఎస్ బి వార్త : జగ్గంపేట నియోజకవర్గ చరిత్రలో సువర్ణ అధ్యాయానికి నాంది పలికేలా గోకవరం మండలం భూపతిపాలెం రెసిడెన్షియల్ పాఠశాల పరిసరాల్లో ఐదు వందల ఎకరాల విశాల స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సమీకృత విద్యా కేంద్రం ఏర్పాటు కానుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కోసం కంచి కామకోటి పీఠం నుండి పరిశీలకులుగా విచ్చేసిన విశ్రాంత ఇస్రో శాస్త్రవేత్త ప్రొఫెసర్ మూర్తి, శ్రీ చంద్ర శేఖరేంద్ర సరస్వతి విశ్వ మహా విద్యాలయం సీఈఓ అరుణ్ సుబ్రహ్మణ్యం ఈరోజు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూతో కలిసి భూపతిపాలెం ప్రాంతంలో పర్యటించి స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రతినిధి బృందం మాట్లాడుతూ ఈ ప్రాంతం చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంతో, పుష్కలంగా నీటి వసతితో, పక్కనే ఏలేరు నది ఉండడంతో విద్యా కేంద్రం ఏర్పాటుకు అత్యంత అనుకూలంగా ఉందని, ఇక్కడ విద్యా కేంద్రం ఏర్పాటు చేస్తే అద్భుతంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మొదట ఈ విద్యా కేంద్రం ఆలోచనను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లానని, ఇది చాలా బాగుందని ఆయన ప్రశంసించినప్పటికీ ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వెంటనే కార్యరూపం దాల్చడం కష్టమని తెలియజేశారని అన్నారు. ఆ తర్వాత తిరుపతిలో కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామీజీని దర్శించుకున్న సందర్భంలో ఈ విషయాన్ని వారికి తెలియజేయగా, వారు కంచి వచ్చి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వమని తెలియజేయగా మేము వెళ్లి వారికి విషయాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేయడం వారికి ఎంతో నచ్చి వారి ఆలోచన కూడా ఆంధ్రాలో ట్రస్టు ద్వారా విశ్వవిద్యాలయం ఏర్పాటు చెయ్యాలని ఒక కమిటీని వేయడం జరిగింది అందులో భాగంగానే ఈరోజు ప్రతినిధులను వచ్చి స్థల పరిశీలన చేయడం జరిగిందని అన్నారు. ఈ విద్యా కేంద్రం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు కేజీ నుండి పీజీ వరకు ఒకే చోట విద్యతో పాటు వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాలల ద్వారా వైద్య సేవలు అందుతాయని, ఇది కేవలం కళాశాలల నిర్మాణం మాత్రమే కాదు, తరతరాల భవిష్యత్తుకు వేసే పునాది అని, వేలాదిమంది ప్రత్యక్షంగా పరోక్షంగా జీవనోపాధి పొందుతారని ఈ ప్రాంతం రాష్ట్రంలోనే ఆదర్శ విద్యా కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. ఈ పర్యటనలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పిల్ల చంటిబాబు, మారిశెట్టి భద్రం, పాలచర్ల నాగేంద్ర చౌదరి, తోట రామారావు, దాసరి సీతారామకృష్ణ, ఉంగరాల గణేష్, యిడుదల అర్జునరావు, స్కూల్ చైర్మన్, వైస్ చైర్మన్ గల్లా రాము, రాజీవ్, కమ్మిల వెంకటేశ్వరరావు, పాలాడి శ్రీను, చింత అరుణ్ కుమార్ శర్మ, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ కంచి మఠం ప్రతినిధులు, విద్యావేత్తలు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వైయస్సార్ 17 వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



జగ్గంపేట మెయిన్ రోడ్ లో ఉన్నటువంటి వైయస్సార్ నిలువెత్తు విగ్రహానికి రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట రాంజీ చేతుల మీదుగా జలాభి షేకం చేయడం, మరణం లేని మహానేత, స్వర్గీయ డాక్టర్ శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. తోట నరసింహం ప్రసంగం : ప్రజా సంక్షేమ పథకాలు: వైఎస్సార్ గారు పాదయాత్ర చేసి పేద, మధ్యతరగతి ప్రజల కష్టాలు తెలుసుకొని వారి కోసం పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, 2 లకే కిలో బియ్యం ప్రజలకు అందించారని కొనియాడారు. ఆరోగ్యం – వ్యవసాయం: ఎవరూ కూడా అనారోగ్యంతో బాధపడకూడదని ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలని తెచ్చారని; రైతుల సంక్షేమం కోసం జలయజ్ఞం కార్యక్రమం ప్రారంభించి అనేక ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు, త్రాగునీరు అందించిన ఘనత ఆయనదేనన్నారు. విద్యా రంగం: ఫీజు రీఎంబర్స్మెంట్ ప్రవేశపెట్టి కొన్ని లక్షల మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేసారన్నారు. చెరగని ముద్ర: అలాంటి మహనీయుడు మన మధ్య నుంచి భౌతికంగా దూరమై 17 సంవత్సరాలు అయినప్పటికీ మన అందరి మనసులలో ఎప్పటికి మరపురాని మహానేతగా, చెరగని ముద్రగా మిగిలిపోయారని తెలిపారు. దివంగత రాజశేఖర్ రెడ్డి గారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సుమారుగా 84 సాగునీటి ప్రాజెక్టులను తీసుకొచ్చినటువంటి ఏకైక నాయకుడిగా పేరు తెచ్చుకోవడం రైతుల పాలిట భగీరథుడుగా, ఆపద్బాంధవుడిగా అనేక సంస్కరణలు చేసినటువంటి వ్యక్తిగ ఎప్పటికీ ప్రజల మనసులలో స్థిరస్థాయిగా ఉండే ఏకైక నాయకుడిగా గుర్తింపు పొందినటువంటి దివంగత రాజశేఖర్ రెడ్డి గారికి ఈ రోజున ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రావుల గణేష్ రాజా. ఒమ్మి రఘురాం. కరుటూరివీర్రాజు. గుర్రం మహాలక్ష్మి అబ్బు . రామకుర్తి మూర్తి. కుండా జాన్ వెస్లీ. కాపవరపు ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు

# గోవిందపురం - మల్లవరం మధ్య కోటి 87 లక్షలతో బ్రిడ్జి పనులు వేగవంతం

## క్షేత్రస్థాయిలో పరిశీలించిన జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, సెప్టెంబర్ 2: జగ్గంపేట మండలం గోవిందపురం శివారు, గోకవరం మండలం మల్లవరం గ్రామాల మధ్య భూపతిపాలెం సమీపంలో కోటి 87 లక్షల రూపాయలతో నిర్మాణం జరుగుతున్న బ్రిడ్జి పనులను జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ఫేజ్ 3 నిధులతో ఈ బ్రిడ్జి నిర్మాణానికి గత నెలలో శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో భాగంగా పనుల పురోగతిని నెహ్రూ స్వయంగా పరిశీలించి, అధికారులకు, కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే గోవిందపురం, మల్లవరం గ్రామాల మధ్య రవాణా సౌకర్యం పూర్తిగా మెరుగుపడుతుందని, దశాబ్దాల నాటి ప్రజల కల నెరవేరబోతుందని అన్నారు. ఇది ఏజెన్సీకి దగ్గర ప్రాంతం కావడంతో అత్యధిక వరద ఉధృతిని సైతం తట్టుకునే విధంగా అత్యంత పటిష్టంగా ఈ బ్రిడ్జిని నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి, పల్లెల అనుసంధానానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని, వారి సహకారంతోనే కేంద్ర నిధులు సాధించి ఈ బ్రిడ్జిని మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం గ్రామీణ మౌలిక వసతులను పూర్తిగా నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి పల్లెకు తారు రోడ్డు, ప్రతి పంట పొలానికి కనెక్టివిటీ ఉండాలనే లక్ష్యంతో పనులు చేపడుతున్నామని అన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడవద్దని, నిర్ణీత గడువులోగా బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రాయి సాయి, కమ్మిల వెంకటేశ్వరరావు, నాని రాజు కూటమి నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మెగా జాబ్ డ్రైవ్‌లో 15 మంది అభ్యర్థుల ఎంపిక



కాకినాడ, (జిఎస్ బి వార్త ) : కాకినాడ ఏఎస్‌డీ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో మైత్రి వన్ సంస్థ సహకారంతో బుధవారం మెగా జాబ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ మెగా జాబ్ డ్రైవ్‌కు మొత్తం 54మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 22 మంది అభ్యర్థులు గ్రూప్ డిస్కషన్ (జీడీ ) రౌండ్‌కు అర్హత సాధించారు. అనంతరం నిర్వహించిన తుది హెచ్ ఆర్ రౌండ్‌లో 15 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. అనంతలక్ష్మి ఎంపికైన అభ్యర్థులను అభినందించారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేలా మెగా జాబ్ డ్రైవ్‌ను విజయవంతంగా నిర్వహించిన జేకేసి, మైత్రి వన్ ప్రతినిధులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి వై. సీతా మహాలక్ష్మి, జీఖజ కోఆర్డినేటర్ కుమారి ఎ. స్వాతి, కోఆర్డినేటర్ శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరి, జేకేసి మెంటర్ శ్రీ వి.వి. రమణ, శ్రీమతి ఎ. సంధ్య, కుమారి ఎల్. భాను తేజ తదితర పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బత్తుల ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ..



కోరుకొండ సెప్టెంబర్ 2 (జి ఎస్ బి వార్త) : పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా రాజానగరం నియోజకవర్గంలో భారీ బైక్ ర్యాలీ ఎమ్మెల్యే భత్తుల ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం నుండి గాదరాడ ఓం శివశక్తి పీఠం – శంబాల నగరం వరకు కనులపండువగా సాగిన ర్యాలీ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో వేలాదిగా తరలివచ్చిన జనసేన నాయకులు, జనసైనికులు,యువత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాజానగరం నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. కోరుకొండలోని ప్రసిద్ధ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దివ్య క్షేత్రం నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ, గాదరాడ ఓం శివశక్తి పీఠం శంబాల నగరం వరకు అత్యంత వైభవంగా, జనసందోహం నడుమ కొనసాగింది.ముందుగా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీని ప్రారంభించారు. వందలాది బైక్‌లతో, పవన్ కళ్యాణ్ గారి చిత్రపటాలు, జనసేన జండాలు చేతబూని జై జనసేన జై పవన్ కళ్యాణ్ నినాదాలతో దారి పొడవునా రహదారులన్నీ మార్మోగిపోయాయి. ప్రతి అడుగునా అభిమానులు, కూటమి శ్రేణులు పూలవర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు, జనసైనికులు, వేలాది మంది అభిమానులు మరియు యువకులు పాల్గొని కార్యక్రమాన్ని మహోద్యమంలా విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకుడు అడపా శ్రీనివాస్ మండల జనసేన అధ్యక్షుడు అడ్డాల శ్రీను, తోట రామకృష్ణ నాతి ఫామ్ దొరబాబు, దేశాల శ్రీను, వడ్డీ చిన్న, కర్రి దొరబాబు, అడ్డాల దొరబాబు పెద్ద సంఖ్యలో జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల మనసులో మాటకు ప్రాధాన్యం

## -జెడ్.భావరం, కోరిపల్లిలో 'ఇంటింటికి తెలుగుదేశం'



కరప:(జిఎస్ బి వార్త) : కరప మండలం జెడ్ భావారం లో బుధవారం గ్రామంలో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం బుధవారం జెడ్.భావరం, కోరిపల్లి గ్రామాల్లో వినూత్నంగా సాగింది. కాకినాడ రూరల్ టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లిన పిల్లి దంపతులు స్థానిక సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు గ్రామంలో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, భవిష్యత్‌లో అవసరమయ్యే సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.వృద్ధులతో గ్రామంలో గత పరిస్థితులను, మహిళలతో కుటుంబ అవసరాలను, యువతతో విద్య––ఉపాధి అవకాశాలను చర్చించారు.ఎన్నికల సమయంలో మాత్రమే ప్రజల వద్దకు వెళ్లడం కాకుండా నిరంతరం వారి మధ్య ఉంటూ సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. జెడ్.భావరం, కోరిపల్లి ప్రజలు చూపిన ఆప్యాయతకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను పార్టీ స్థాయిలో చర్చించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,మాజీ జడ్పీటీసీ నూలుకుర్తి వెంకటేశ్వరావు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ,జిల్లా టీడీపీ నాయకులు దేవు వెంకన్న, సత్తిబాబు,క్లస్టర్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు, యువత, గ్రామ పెద్దలు, కూటమి శ్రేణులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డైట్ విద్యార్థులకు అక్షరాస్యతపై అవగాహన సదస్సు

రాజమహేంద్రవరం (జిఎస్ బి వార్త) : ఉల్లాస అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా డైట్ కళాశాల విద్యార్థులకు అక్షరాస్యత, నిరక్షరాస్యత నిర్మూలన, వయోజన విద్య ప్రాధాన్యతపై అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం డైట్ కళాశాలలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ సాయి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా నోడల్ అధికారి పి. పోసయ్య, తూర్పు గోదావరి అక్షర ఆంధ్ర సూపర్‌వైజర్ వేమగిరి మహల పాల్గొని విద్యార్థులకు అక్షరాస్యత కార్యక్రమాల లక్ష్యాలు, ప్రాధాన్యత, సమాజంలో ప్రతి ఒక్కరూ అక్షరాస్యులుగా మారాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువతతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో కీలకమని వక్తలు తెలిపారు. అక్షరాస్యత ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు కుటుంబ, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా పరిజ్ఞానం, దైనందిన జీవితానికి అవసరమైన అవగాహన కల్పించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కూడా అక్షరాస్యత ఉద్యమంలో భాగస్వాములై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ఏడాది నిర్వహించనున్న అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 100 గంటల బోధన కార్యక్రమంలో పాల్గొనేందుకు డైట్ ఛాత్రోపాధ్యాయులు ఉత్సాహం వ్యక్తం చేశారు. 2027 సెప్టెంబరు నాటికి ఆంధ్రప్రదేశ్‌లో వంద శాతం అక్షరాస్యత సాధించేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ఉపాధ్యాయులు శ్రీమతి చూడామణి, లెక్చరర్ ఎం.డి. జిలానీ భాష, సీనియర్ లెక్చరర్, డాక్టర్ రాజా రమేష్ బాబు, ఫిజికల్ డైరెక్టర్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




Printed&published by on behalf (owner) Editor : GUNIPE SOBHAN BABU , Divya Publications, 4-160, DIWAN THOTA, PENUGUDURU, KAKINADA, ANDHRA PRADESH - 533016. printed at Rainbow printers ,6-84, SAIBABAPUNTHA ROAD, HUKUMPETA, RAJAHMUNDRY RURAL, EAST GODAVARI, ANDHRA PRADESH - 533107.RNI APBIL/26/A4072.email sobhangunipe@gmail.com.cell 9848899351.